
పురాణములు

విచారణ

పద్మ పురాణము-బ్రహ్మ ఖండము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010006633


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

గ్రంథ మండలి 47

పద్మపురాణము

[బ్రహ్మఖండము]

అనువాదకులు :

తర్క వేదాన్త విద్యా విశారద

శ్రీ మరువాడ శంభన్న శాస్త్రి

ప్రకాశకులు :

సాధన గ్రంథ మండలి, తెనాలి.

శ్రీ రాధాకృష్ణాయనమః

విజ్ఞాపనము

శ్రీ మన్మహీమండల మండనాయమానంబైన భరతవర్షంబు నందలి భరతఖండంబున నధీత నిఖిల వేదవేదాంగ భూసుర భాసురంబై పేరూరను ప్రఖ్యాతిం గల గ్రామవరంబు సర్వజన విదితంబై భాసిల్లుచున్నయది. ఏతద్గ్రామ వాస్తవ్యులును శ్రీ జిల్లెళ్ల వంశపయఃపారావార రాకాసుధాకరులును, ఆశ్రిత బహుజన పోషణ నిరతాన్నదాన దాక్షిణ్యాది గుణగణ గరిష్ఠులును నగు శ్రీ వేంకట భానోజీ రామర్సుగారికి తల్లిగారును, నిరంతర పురాణశ్రవణ జనిత సర్వ ధర్మ జ్ఞానము కలవారును, సార్వకాలిక శ్రీకృష్ణ ధ్యానపూజా ద్యారాధన ప్రభావ జనిత చిత్తశుద్ధి కలవారును, ఆచరితానేక వ్రతదానాది ధర్మసంపన్నులును నగు తిరుమల వేంకట లక్ష్మీబాయమ్మ గారిచే ప్రేరితుండనై తత్సంస్థానాస్థాన మంటప స్థితుండనగు నేను సద్గురు కరుణాకటాక్షముచేతను, ఇష్టదేవతా కటాక్షముచేతను లబ్ధంబైన ప్రతిభా విశేష విలాసముచే సాహసించి యీ పద్మపురాణార్థమును తెలుగున సుగమశైలిని వివరించితిని. గుణదోష విమర్శకులైన సజ్జనులు మాత్సర్యమును విడచి వాత్సల్యము నుంచి శ్రీ పద్మపురాణాంధ్ర వచన రచనా విశేషమును జూచి యానందింతురు గాక యని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విన్నవించు బుధజనవిధేయుడు
సాంబశివ శాస్త్ర్యపర నామధేయుండును,
తర్క-వేదాంత విద్యావిశారదేత్యాది బిరుదాంకితుండును నగు
మరువాడ శంభన్న శాస్త్రి

శ్రీ శ్రీ శ్రీ

విషయసూచిక

1.	కలికాల జనోద్ధరణోపాయ ప్రశ్న విష్ణుభక్తి మహిమ వర్ణనము	2
2.	విష్ణు మందిర సంమార్జన లేపనాది ప్రసంగముచే దండకాఖ్య చోరచరిత్ర నిరూపణము	4
3.	కార్తీక మాస దీప దాన మహిమ	7
4	జయంతీ మహిమ	9
5.	స్త్రీలకు వంధ్యాత్వ మృతపుత్రత్వాది కారణము	12
6.	వైకుంఠ ప్రాపకములైన పుణ్య కర్మలు	15
.7	రాధా జన్మాష్టమీ మహిమ	18
8.	దుర్వాస శాపంబుచే ఇంద్రుడు పదభ్రష్టుడగుట	22
9.	సముద్ర మథన వృత్తాంతము	24
10.	మోహినీ స్వరూపధారి యగు శ్రీహరి దేవదానవులకు అమృతము పంచుట	26
11.	మార్గశీర్ష మాస మంగళ గురువార మహిమ	32
12.	నర మేధ మహిమ – నరరత్న మహిమ	36
13.	శ్రీకృష్ణ జన్మాష్టమీ జయంతీ వ్రతముల మాహాత్మ్యము	42
14.	బ్రాహ్మణ మహిమ	49
15.	ఏకాదశ్యుపవాస మహిమ	52

16.	దేవీ నవరాత్ర మాహాత్మ్యము	54
17.	విష్ణు పాదోదక మాహాత్మ్యము	56
18.	అగమ్యా గమన ప్రాయశ్చిత్తము	58
19.	సకల దురితములకు ప్రాయశ్చిత్తము	59
20.	కార్త్తిక మాస ప్రాతఃకాల స్నానపూజాదుల మహిమ	62
21.	కార్త్తిక మాస నియమములు	64
22.	తులసీ మాహాత్మ్యము	66
23.	విష్ణు పంచక మాహాత్మ్యము	70
24.	దాన మాహాత్మ్యము	73
25.	భగవన్నామ మాహాత్మ్యము పురాణ శ్రవణ మాహాత్మ్యము	77
26.	ప్రతిజ్ఞా పరిపాలన పరిత్యాగ మందలి గుణదోషములు	79

పద్మపురాణము

బ్రహ్మఖండము

సక[illegible]తుం సంశ్లిష్ట సర్వాం[illegible]
సఖిలలోక[illegible] [illegible] దేవు
బలమదయ[illegible]ద్భాసితుం శ్రీ[illegible]
[illegible]
[illegible]
[illegible] వేదాంత[illegible], విశ్వమయుని.
కౌస్తుభ శ్రీవత్సకమనీయ [illegible]
[illegible]

[illegible]
[illegible] మకుట ప్రభాజమానుం
[illegible] మహాగ్నియ[illegible] [illegible]
[illegible] దేవి [illegible]

[illegible] కలికాల జనోద్ధరణోపాయ [illegible] ప్రశ్న
విష్ణుభక్తి మహిమవర్ణనము

శౌనకుండు సూతుం గని [illegible] సకల
దురితముల నెడబాసి యేకర్మముచే [illegible]
ఏకర్మము చిత్తశుద్ధిని గలుగజేసి జ్ఞానము [illegible]
ఆకర్మమును మాకు బోధింపుమనిన, సూతుడు [illegible] ప్రశ్నమును
శ్లాఘించుచు మునిశ్రేష్ఠ [illegible]
ముగ [illegible] బ్రహ్మ [illegible]
వక్కాణించె దానిని మీకు వివరించెద. [illegible]
నుండదని చెప్పనారంభించెను. సాధుసంగమంబువలన సచ్ఛాస్త్ర
శ్రవణంబును, దానివలన హరిభక్తియు, దానివలన చిత్త
శుద్ధియు, జ్ఞానంబును, మోక్షంబును క్రమముగా గలుగ
చుండును. కలియుగంబున జనులందరును [illegible] వర్జితు
లును, దురాచారరతులును, దుర్విషయాసక్తులును, సద్గ్రంథ(?)
విరక్తులును, మద్యపానమత్తులును, సత్యవస్తు(?) విదూరులు(?) నగు
దురు. అట్టి ఘోర కలియుగంబున సర్వ [illegible]
స్వల్పసుకృతాచరణంబుచే ముక్తి [illegible]
ధ్యానవందనంబులును, భగవన్నామ కీర్తనంబును, జన్మ [illegible]
జరావిపత్తి మరణ దుఃఖంబుల నివృత్తి చేయు మార్గ
[illegible] యంబులై సకల [illegible]
పాపాత్ములగు జనులకు [illegible]
దును గలుగదు. శ్రీకృష్ణకథను విని యుండినను [illegible]
తీవ్ర దేశములు నివసింతురు. [illegible] శ్రీకృష్ణకథ

ప్రవర్తించునో యాప్రదేశమున జగన్నాథుఁడైన శ్రీకృష్ణుఁడు నివసించి యుండును. శ్రీకృష్ణ కథారంభ మందెవరు విఘ్నమాచరింతురో, యాకథ నెవరు నిందింతురో, పరిహసింతురో వారెల్లప్పుడును [illegible] నరకములందు నివసింతురు. ఎవరు శ్రద్ధాభక్తులతో శ్రీకృష్ణ చరితమును విందురో వారి కెంత ఫలము కలదని నేను చెప్పఁజాలను. బ్రహ్మహత్యా సురాపానాది మహాపాతకము లన్నియు నగ్నిసంపర్కముచే దూదిరాశివలెనే విష్ణుకథాశ్రవణముచే దగ్ధంబులైపోవుచుండు. శ్రీకృష్ణ [illegible] సర్వపాపసంహారమైన యామ కింకరులు [illegible] నరకయాతనలను రాజాలరు. ఇటు విష్ణుకథ [illegible] చెప్పెద వినుడు. భక్తిచేత విష్ణు [illegible] ధరించిన నరుఁడు సర్వ తీర్థస్నానఫలమును [illegible]. సాధుజనుల సాంగత్యము [illegible] వర్తులును, [illegible] భక్తులును, [illegible] యుక్తులును, సత్యసంధులును, దేవ బ్రాహ్మణభక్తియుక్తులును, ఏకాదశీ రాధాకృష్ణాష్టమీ వ్రతాసక్తులును, పరస్త్రీ పరధన విముఖులును, [illegible] తులసీపుష్పమాలను ధరించి తులసీ పుష్పములచే శ్రీమహా విష్ణువు నెల్లప్పుడు పూజించువారును, నిరంతరాతిథి పూజా పరులును, కన్యాదానాది సత్కార్యనిరతులును, నిరంతరం విష్ణు కథాశ్రవణముఁ జేయువారును, గృహమున నెల్లప్పుడు [illegible] గ్రామమున [illegible] వారును, [illegible] యుక్తులును, శ్రీవిష్ణు నివేదితాన్న భక్షకులును, [illegible]నురక్తులును, శ్రీకృష్ణ పురోభాగంబున శ్రద్ధాభక్తులతో దీపదానముఁ జేయువారును,

పరనిందా రహితులును నగు సుజనులు స్వర్గసుఖంబు నొందుదు
రని మహర్షిరూపుడగు వేదవ్యాసుండు శిష్యునకు సెలవిచ్చెనని సూతుడు
చెప్పెను. ఈ అధ్యాయార్థమును శ్రద్ధాభక్తులతో వినువారు మహా
పురుషులు సర్వపాపముక్తులై వైష్ణవపదంబు నొందగలరు. ఇది
ప్రథమాధ్యాయము.

విష్ణుమందిర సంమార్జన లేపనాది ప్రసంగముచే దండకాఖ్య చోరచరిత్ర నిరూపణము

శౌ. సూతుడా! పాపాత్ముడైనను నే పుణ్యకర్మముచే
ననాయాసముగా శ్రీహరి మందిరమును బొందునో యట్టి
పుణ్య కర్మమును తెలియజేయుమని శౌనకుడు ప్రార్థింప
సూతుండిట్లనియె. పూర్వకాలమున శ్రీ మునివ్యాసునకు నమ
స్కరించి యీయర్థమునడిగెను; వ్యాసుండానతిచ్చిన వృత్తాం
తమును జెప్పుచున్నాను. సావధానులరై వినుండు. శ్రీ విష్ణు
మందిరమం దెవడు మహాపాపియైనను సమ్మార్జన జలసేచనోప
లేపనక్రియలచే శుద్ధిజేయునో వాడు సర్వపాపవినిర్ముక్తుడై
జగన్నాథుడైన శ్రీహరి మందిరమును బొందగలడు.

పూర్వకాలంబున ద్వాపరయుగమందు దండకుడను
మహాచోరుడు గలడు; అతడు లోకభయప్రదాయకుడును, పరస్త్రీ
పరధనాపహారియు, నసత్యభాషియు, సురాపానమత్తుడును,
శరణాగతహింసకుండును, ద్విజాతి నిక్షేపాపహారకుండును,
వేశ్యావిలాసాసక్తుండును, పాషండజనమైత్రిగలవాడునునగుచు
నిరంతర చౌర్యవ్యాపారముచేతనే జీవించుచుండెను. ఒకప్పుడా

చోరుండైన దండకుండు, దేవద్రవ్యాపహారము కొఱకై విష్ణు
మందిరముం బ్రవేశించి చరణాలగ్నమృత్పిండముచే దేవగృహ
ద్వార పురోభాగస్థితమైన నిమ్నభూభాగమును బూడ్చెను. తరు
వాతఁ బాదప్రక్షాళనముచే నిమ్న భూభాగోప లేపనంబు
గావించి లోహశలాకముచేఁ గవాటమును దెఱచి వితా
నవరతోరణశోభితంబును, ముక్తామణిదీపాళీ విధ్వంసిత గాఢాంధ
కారంబును, నానా పుష్ప సుగంధాఢ్యంబును, తులసీపత్ర
బిల్వప్రవాళ నవదూర్వాంకురాది సమలంకృతంబును, సుగంధ
తైల దీపమాలికాంచితంబును నగు శ్రీహరి మందిరంబునం బ్రవేశించి
మనోహర రత్నపర్యంకమందు, రాధతోఁ గూడ శయనతలమం
దున్నవాఁడును కౌస్తుభకంధరుండును పీతాంబరధరుండును
నగు రాధికానాథుని గని భక్తిశ్రద్ధలతోఁ బ్రణమిల్లి, ఓ రాధి
కానాథా! నీవు దీనపరిపాలకుండవు. దయామయుండవు.
పతితపావనుండవు. ఎల్లప్పుడు నేను చౌర్యముచేతనే జీవించు
వాఁడను. మహాపాపాత్ముండను. నీ సేవచేయుట కసమర్థుఁడ
నైతినని ప్రార్థించుచుఁ బశ్చాత్తాప సంతప్తుండై యద్దివ్య
శ్రీమూర్త్యవలోకనంబు సేయుచు ముహూర్తమాత్రము
నిలుచుండెను. అనంతరం బాతఁడు పూర్వాభ్యస్త సంస్కార
వశంబునఁ జౌర్యకర్మమునకే యత్నించి రాధికానాథుఁడైన
శ్రీకృష్ణునకు ధరింపఁజేసిన మాణిక్యకేయూరములను సువర్ణాలంక
రించిన నవరత్నఖచిత స్వర్ణాభరణములను మూటగట్టి దొంగి
లించుకొని పోవ ప్రయత్నించుచుండఁగా నా మూట
చేతినుండి జారి స్వర్ణపాత్ర ధ్వనితో నేలఁ బడెను. ఆధ్వనిని
విని యింటి పొరుగు జనులందఱు వచ్చుటను జూచి యా

మూటను విడిచి వాఁడు వెడలిపోయెను. నన్ను వచ్చిన వారందఱును నా పీతకౌశేయపుమూటను విప్రులు స్వామిని నలంకరింపఁజేసి తమతమ నిలయములకుం జనిరి. ఆవల గుష్ఠుఁడగు దండకుఁడను దేవాలయమునుండి నిర్గమించి యతివేగముగఁ బోవుచుండఁగా మార్గమధ్యమందు బ్రాహ్మణశాపగ్రస్తుఁడైన నొక సర్పముచే దష్టుఁడై మృతినొంది నేలం గూలెను. యమకిం దత్కింకరులు పాశములఁ బంధించి సంయమనికి గొంపోయి దీసికొనిపోయి యముని పురోభాగమున నిలువఁబెట్టిరి. యముఁడు యెడఁ జిత్రగుప్తునిం బిలిచి సంయమనీనాథుండు వీని పుణ్యా పుణ్యములను విమర్శించి నాకుం జెప్పుమని యానతిచ్చెను. వీఁడు మహాపాపాత్ముఁడైనను దేవద్రవ్యాపహారకుఁడైనను నొకప్పుడు తదాలయ ప్రాకారమధ్యంబునందు బ్రవేశించినప్పుడు దేవాలయ పురోభాగస్థిత నిమ్న భూభాగమునందు బడియున్న వస్త్రమును బరిత్యజించుటచే నాగర్భము పూడెను. అక్కడఁ బాదప్రక్షా ళనముం జేసిన జలముచే నలికిసందువలనను, నిమ్న భూభాగ మును సమముగాఁ జేయుటవలనను, బలిపీఠమును దాఁటి యాశ్రీ కృష్ణు నవలోకించి ముహూర్తకాలము ధ్యానించుటవలనను మీఁదండమువలన నిర్గతుండై వైకుంఠలోక గమనార్హుండని వివరించెను. చిత్రగుప్తుపలుకులను విని యమధర్మరాజు శిలా నిర్మిత పీఠమందుఁ గూర్చుండ నియమించి సగౌరవముగఁ బూజించి మీరు నానా భోగాన్వితంబైన వైకుంఠలోకమందు చిరకాలము నివ సించి సుఖంబుండుమని వినయాన్వితుండై శిరస్సువంచి నమ స్కరించి రాజహంసయుక్తమై, నవరత్నఖచితమయిన స్వర్ణ విమానమందుఁ గూర్చుండఁబెట్టి వైకుంఠలోకమునకుఁ బంపెను.

వారును స్వర్గలోకమున ప్రవిష్టులై సుఖముగా నుండెను. ప్రాతఃకాలమున నెవరు హరిమందిరమును సమ్మార్జనోపలేపన జలసేకాదులచే శుద్ధిచేయుదురో, వారు చిరకాల వైకుంఠలోకమున సౌఖ్యమును పొందెదరు; పద్మనాభుని యీ యధ్యాయార్థమును ప్రాతఃకాలమున బఠింతురో వింతురో వారు సర్వపాపవిముక్తులై యిష్టకామ్యార్థములను సాధించి విష్ణులోకమును పొందెదరు.

కార్తికమాస దీపదాన మహిమ

ఈ విధముగా కార్తికమాస మహాత్మ్యమును చెప్పుమనిన వ్యాసుండు సూతమునికి చెప్పినటుల నేను చెప్పెదనని శౌనకునితో సూతుం డిట్లనియె. కార్తికమాసమున ప్రక్షాళన వనితాది భోగములను తలతైలమును బరిత్యజించువారు విగతపాపులై హరిమందిరమును బొందగలరు. మద్యమాంసాశనరహితులును, సదశ్వయుత బ్రహ్మచర్యనియమనిష్ఠులైనవారును, గరవీరకము లోనగు పుష్పములచేత బిల్వపత్రాది సువర్ణపుష్పాదులచే మధుసూదనుని బూజించువారును, తులసీశాక భక్షణము చేయువారును, పుణ్యతీర్థస్నానాదులను, లోకోత్తరమైన సూర్యోదయకాల స్నానములును, పక్వఫలంబులతోడను, పంచదార మొదలగు మధురపదార్థంబుల తోడను, శ్రీహరిని సుప్రసన్నుని బగా నైవేద్యము నివేదించువారును, ననేక జన్మార్జిత పాపవిముక్తులై వైకుంఠలోకమున శాశ్వతముగా నివసింతురు. కార్తికమాసమున ప్రాతఃకాల స్నానము నాచరింపనివారు సద్గతిని సఫలమును బొందెదరు.

కార్తీకమాసంబున నాకాశ దీపదాన మాచరించు వారును గృహమందు ఘృతపూర్ణ దీపదానముం జేయువారును, ప్రతి దినమందశ్వమేధయాగ ఫలమును బొందెదరు. ఈ మాసం బున దీపదానమును గూర్చి యొక్క యితిహాసమును జెప్పు చున్నాను వినుండని చెప్పనారంభించెను. తొల్లి త్రేతాయుగం బునఁ బరిశుద్ధాంతరంగుఁడైన వైకుంఠుండను విప్రుండు శ్రీవిష్ణు మందిర పురోభాగమందు ఘృతపూరిత దీపదానముం జేసి స్వగృహమునకు నిర్గమించిన పిదప నొక మూషికము ఘృత పానాసక్తిచే దీప సమీపమున కేతెంచి ఘృతలిప్తమయిన వర్తినిం బ్రబోధింప నగ్నిభయముచే వేగముగాఁ బరుగిడి కాల వశమున నొక సర్పముచేఁ గఱవఁబడి ప్రాణత్యాగము గావిం చెను. అయ్యవసరంబున యమాజ్ఞచే బాశహస్తులై [illegible] లయిన యమకింకరులు పగ్గపుత్రాళ్లచే బంధించి యా యెలుకను యమలోకమునకుఁ దీసికొని వెళ్లుటను నుద్యమింప నంతలో శంఖ చక్ర గదాధరులును, గరుడారూఢులును, చతు ర్భుజులును నగు శ్రీవిష్ణుదూతలేతెంచి యమదూతలకృత పాశమును ఛేదించి విష్ణుమందిర పురోభాగ దీపప్రబోధనముచే నీమూషికము వాసుదేవకృపచే బాపరహితమై పరమ పవిత్రము నిత్యము నగు వైకుంఠలోక నివాసమునకు యోగ్య మయినది. మీరలు వచ్చిన మార్గమునఁ బొండని వారలను నిరసించి రాజహంస యుక్తమును రత్నఖచితమును నగు విమానం బీమూషికమును దివ్యరూపునిఁ బాదమస్తకాలంకృతంబైన దివ్య దేహముతోఁ గూర్చుండఁబెట్టి వైకుంఠలోకమును బొందించి వాసుదేవకృపచే నలోకమందుఁ జిరకాలము సుఖంబుండుమని

యొసగిచ్చెనని. చిరకాలము మూషికము నిరతిశయ వైకుంఠ
లోకసుఖము ననుభవించి మర్త్యలోకంబున మహారాజ కన్యక
యై పుట్టి యొక మండలేశ్వరునకుఁ బట్టమహిషియై యనేక
పుణ్యకర్మముల నాచరించి యాయురారోగ్య పుత్రపౌత్రాది
నిఖిలసంపదల ననుభవించి శ్రీహరి కృపచే గోలోకనాథుని
లోకమును బొంది ముక్తిం జెందెను. దివ్యజ్ఞాన రహితమైనను
నామూషిక మజ్ఞానకృతమైన దీపప్రబోధముచే శాశ్వతవైష్ణవ
పదము నధిష్ఠించెను గాన శ్రద్ధాభక్తులతో నప్పుండరీకాక్షు
నారాధించు మానవు లభిగమన వందనధ్యానస్నానజపహోమదీప
దానాదులచే శాశ్వతవైష్ణవపదం బధిష్ఠింతురని చెప్పనేల.
ఈ కార్తికమాస దీపదాన మాహాత్మ్యమును వినువారు సర్వ
పాపవిముక్తులయి విష్ణుపదమును బొందఁగలరు.

జయంతీమహిమము

శౌనకుండు జయంతీమహిమమును జెప్పుమనిన
సూతుండు వెండియు నిట్లనియె. పూర్వకాలమున నారదుండు
సత్యలోకమున కేతెంచి తల్లోకాధిపతియు సనకసనందనాది
మునిసేవితుండును నగు నక్కమలాసనుని గాంచి సాష్టాంగ
దండప్రణామము గావించి జయంతీ మాహాత్మ్యమును జెప్ప
మని ప్రార్థింప నక్కమలాసనుండు నారదునితో సవిస్తర
ముగా వర్ణించి చెప్పెను. తద్వృత్తాంతమును మీకుఁ జెప్పెద
వినుండు.

శ్రీహరి కృష్ణునకుంబోలె శ్రీకృష్ణజన్మాష్టమీతిథియును
చైత్రశుక్లనవమిగను శ్రీరామనవమీతిథియు, మాఘకృష్ణ చతు

గళదినమున మహాశివరాత్రియు, వైశాఖశుక్ల చతుర్దశీదినంబున నృసింహజయంతియు, ఆశ్వయుజశుక్లమున నవరాత్రులలో మహాష్టమియనంబరగు దుర్గాష్టమియు, భాద్రపదశుద్ధమాస వామనజయంతియును శ్రవణాన్విత ద్వాదశియును, మహాపుణ్య ప్రదములు. ఈజయంతు లన్నియును మహామహిమఁ గలవి. సకల స్మృతిపురాణేతిహాసములయందును, సుప్రసిద్ధము లయినవి. శ్రీకృష్ణజన్మాష్టమీ తిథియం దుపవసించి శ్రీకృష్ణధ్యానస్తోత్ర జాగరణాదులచేఁ గాలయాపనము చేయువారు, జ్యోతిష్టోమాది క్రతుఫలంబును, కురుక్షేత్రాది పుణ్యక్షేత్రంబులందు సూర్యోప రాగంబున గోసహస్ర సువర్ణభార సహస్రదానఫలంబును, సహస్రబ్రాహ్మణ భోజన సాలంకృత కన్యాదానఫలంబును బొందఁగలరు. జయంతీవ్రతం బాచరించువారు జ్ఞానాజ్ఞాన కృతాఖిలపాపవిముక్తులయి యనాయాసముగా ముక్తిఁ జెందుదురు. జయంతీ దివసమందును హరివాసరమందును, పురాణవాచకుని శ్రీపద్మనాభునిగా భావించి పురాణశ్రవణముఁ జేసి వస్త్రభూషణాదులచే సన్మానించి భూదానము మొదలైన మహాదానములను జేయవలయును. వాచకునియందు సర్వ తీర్థములును, సర్వదేవతలును నివసింతురు. కావున వాచకు సంతుష్టివలన సర్వదేవతలు సంతసింతురు. వాచకార్చనము సర్వదేవతార్చన మనంబరఁగు. జయంతివ్రతోపవాసము చేసి పురాణశ్రవణముచేతను గంగాయమునాది తీర్థస్నానసత్య వ్రతాదిఫలంబును, పితృ, మాతృ, గురు, శుశ్రూషాఫలంబును బొంది సర్వదుఃఖ వినిర్ముక్తు లగుదురు.

ఈ జయంతీవ్రతం బాచరించువారికి దర్శాది పర్వముల యందు పితృదేవతల నుద్దేశించి చేయు శ్రాద్ధాదికర్మఫలము సమగ్రముగా సిద్ధించును. గంగాది సర్వతీర్థస్నానఫలమును లభించును. ఈవ్రతం బాచరించువారి దేహమందింద్రాది దేవత లందఱును నివసింతురు. ఈజయంతీ దివసమందును, ఏకాదశి యందును, పురాణశ్రవణ మనేక జన్మార్జిత పాపనాశకము. గోహత్యాదిపాతకములు, యన్నదానమువలన విశేషముగ పవిత్ర ముచే సంభవించును. ఆతిథ్యం బాచరించి శ్రీకృష్ణధ్యాన పరాయణులు కోటిప్రయాగఫలము నొందుదురు. ఈ వ్రతం బాచరించువారికి సకలాభీష్టములు సిద్ధించును. అపకీర్తి వైధవ్యము, గృహకలహము, సంతానభంగము, ధనక్షయము మొదలయిన లోపము లెన్నడును సంభవింపవు. శ్రీకృష్ణ భక్తులును కృష్ణజయంతీవ్రతాసక్తమానసులును నగు సుజను లేకులమందు బుట్టినవారైనను నిగ్రహానుగ్రహసమర్థులును బంధువిముక్తులును ధన్యులునగుదురు. సమస్త తీర్థవ్రతాది నియమములన్నియు శ్రీకృష్ణాష్టమీవ్రత షోడశాంశమునైనను బొందజాలవు.

ఈ దిన మాన్నమును భుజించువారు ఘోరనరక దుఃఖములు ననుభవింపగలరు. అసమర్థులగువారు ఫలములనుగాని, హవి ష్యాన్నమునుగాని భుజించి బ్రాహ్మణదక్షిణాదిదానముచే నిర్దోషులయి కృతార్థులగుదురు. హరిప్రీతికరమయిన యీ జయంతీసముపోషణము. ఆచారహీనుని, కులభ్రష్టుని, గుణ హీనుని, ఘోరసంసారసాగరమునుండి తరింపజేయును. మేరు తుల్యములయినబ్రహ్మహత్యాదిమహాపాతకములన్నియు నగ్నిచే

దూదిదగ్ధమయినటుల దగ్ధములగును నశించును. ఈజయంతీ
వ్రతనియమమువలనఁ బుత్రార్థికిఁ బుత్రలాభము, ధనార్థికి ధన
లాభము, మోక్షార్థికి మోక్షలాభము గలుగును. జయంతీ
మాహాత్మ్యమును భక్తిభావముతో వినువారును, పురాణ
వాచకుని, జయంతీవ్రతిని భక్తితోఁ బూజించువారును పాప
విముక్తులయి పరమపదమును బొందఁగలరు.

స్త్రీలకు వంధ్యాత్వ మృతపుత్రత్వాది కారణము

పూర్వకాలంబున నారదుండు సకలలోకపర్యటనార్థియై
సత్యలోకంబున కేతెంచి కమలాసనునకు నమస్కరించి
మానవు లేకర్మంబునఁ బుత్రవిహీను లగుదురు. ఏకర్మంబున
స్త్రీసంతానము గలుగుచుండును. మృతపుత్రు లగుటకుఁ
గారణంబెద్ది. ఏకర్మంబువలన నపుంసకుండగును. వివరింపుమని న
న్నపలుకు లాలకించి కమలాసనుం డివ్విధంబున యానతిచ్చె
నని సూతుండు శౌనకాదుల కిట్లనియెను. దేవబ్రాహ్మణుల
భూముల నపహరించువారును, నపహరింపఁ జేయువారును,
బుత్రవిహీనులై దుఃఖించెదరు. పితృమాతృహీనవిపన్న బాలురం
జూచి విమోహితచిత్తులై యుపేక్షించువారును, పుత్రవిహీను
లయ్యెదరు. ఏస్త్రీలు ఋతుస్నాతలై యన్యబాలకుల నవలో
కింతురో కపటముచే రహస్యముం దన్యబాలక హననము
గావింతురో యట్టివారు బాలకవిహీను లగుదురు. ఎవరు
క్రోధరక్తాక్షులయి యతిథిని శాసించి పరాభవింతురో, ఎవని
గృహమునుండి భగ్నాశులై యతిథులు విషాదముతో మరలి
పోవుచుందురో వారు పుత్రవిహీనులయ్యెదరు. ముందుగాఁ

పాపము నాచరించి పశ్చాత్తాప సంతప్తులై మంగలనాచరించిన సుకృతపరిపాకముచే స్త్రీసంతానవంతు లగుదురు. శిశుహత్యఁ జేయుస్త్రీలు మృతపుత్రులగుదురు. వృషభ వృషణములను మర్దించు హీనజాతిపురుషులును, హీనకులజాతులయి బ్రాహ్మణ స్త్రీగమనముఁ జేయువారును, నపుంసకులయ్యెదరు. శ్రద్ధా భక్తులతో సనత్కుమారులు నిత్యంతో శివవిష్ణ్వాది పురాణ కథాశ్రవణముఁ జేయువారు, శుద్ధచిత్తులయి సకలపాపవిముక్త లగుచు శ్రీహరి మందిరంబుచేరి సాలోక్యసారూప్య సామీప్యాది ముక్తులం బొందెదరు. భక్తిప్రియుండును, భక్త వత్సలుండును నగు నప్పుండరీకాక్షుండు భక్తుల కథారసానుభవముచే హృదయారవింద సదనస్థితుండై నిర్మలచిత్తులం గావించి పునరావృత్తిరహితమగు మోక్షముం బొందించును.

పురాణకథాశ్రవణముఁ జేసి పురాణవాచకుని సర్వ సస్యాఢ్యమగు భూదానముచేతను, బహుక్షీరప్రదమును బహు గుణాన్వితమును స్వర్ణాలంకారభూషితంబును నగు ధేనువు నిచ్చుటచేతను, స్వర్ణప్రతిమాదానముచేతను, బహుదక్షిణల చేతను సన్మానించవలయును. పురాణవాచక పాదప్రక్షాళ నోదకమును, సాలగ్రామతీర్థమునట్లె స్వీకరించి యమృతము వలె భావించి పానముఁ జేయువారు సర్వతీర్థస్నానఫలము నొం దెదరు. శివకేశవాదికథలు వినువారును, బ్రాహ్మణచరణ ప్రక్షాళనోదకమును భక్తితో ననుభవించువారును, స్నాన సంధ్యా జప హోమ తర్పణాది నిత్యకర్మాచరణ తత్పరులును, నిరంతరాతిథిపూజాసక్తులును, నిత్యాన్నదాతలును, కూష్మాండ దానముం జేయువారును, సువర్ణసహితముతో వృషభదానముఁ

చేయువారును దీర్ఘాయుష్మంతులయిన పుత్రపౌత్రాదులం
బొంది యాయురారోగ్యైశ్వర్యాదియుతులయి సకలసుఖముల
నీలోకమం దనుభవించి స్వర్గలోకమం దెలరుచుందురు.

పూర్వకాలంబునఁ ద్రేతాయుగంబున శ్రీధరుండను
రాజన్యచూడామణి ప్రభావతియను కాంతామణిం బరిణయంబై
యాయురారోగ్య సౌభాగ్యభాగ్యంబులు గలిగియు, సకల
సంపదలు గలిగియుఁ బుత్రసంతతి లేక యత్యంతమనస్తాపంబున
దుఃఖించుచుండెను. సకలలోకపవిత్రమతియు, సకలధర్మజ్ఞుండును
నగు కృష్ణద్వైపాయనుం గని వినమ్రకంధరుండై ప్రాంజలియై
కనకపీఠమం దుపవిష్టునిం గావించి నేను పుత్రహీనుఁడ నగు
టకుఁ గారణం బెట్టిదియన వ్యాసుం డిట్లనియె. నీవు పూర్వ
జన్మంబునఁ జంద్రుఁడను పేరుగలవాఁడవు. నీభార్య [illegible]
యను పేరుగలది. మీరిరువురు నొకనాఁడు నగరోపవనాంత
రంబుగాఁ బోవుచు మార్గమధ్యంబున నదీప్రవాహపతితుండై
మునుఁగుచున్న నీచజాతిబాలకునిం గనియు,నుపేక్షించి యంతఃపుర
నగరమును బొందిరి. పిమ్మట నాబాలుండు నదీప్రవాహంబున
పరలోకంబందెను. ఆపాపవశంబునఁ బుత్రవిహీనులరయి యుండు
చున్నారు. వస్త్రకూష్మాండ వృషభదానములను సువర్ణ
దక్షిణతోఁ జేయువారును, అష్టవర్ష నవవర్ష కన్యాదానముం
జేయువారును, భక్తితో బ్రాహ్మణపాదప్రక్షాళ[illegible]మును
పానముఁ జేయువారును నిరంతర పురాణశ్రవణము చేయు
వారును, శీఘ్రకాలములో సర్వపూజితుండును, సార్వభౌముం
డును, సుందరుండును,కులశ్రేష్ఠుండును, సకలగుణవిశిష్టుండును
నగు పుత్రునిం బడయఁగలరు. నీవు పూర్వసుకృతకర్మముచే

నీజన్మమందు రాజోత్తముఁడ వైతివి. బహూక్తు లేల. శాస్త్రోక్త విధిచే బ్రాహ్మణపూజను గావించు స్త్రీపురుషులు సుపుత్ర వంతులగుదురు. సువర్ణ రజత వస్త్రపుష్ప మాల్యకర్పూర చందనాది వస్తువులను భక్తితో పుస్తకమందు సమర్పించు సుజనులు విగతపాపులై విద్యాధనముల నొందుదురు.

పూర్వజన్మమందు బకులను బాధించువారును, పర బాలురను హింసించువారును, ధర్మాధర్మవివేకహీనులును, దుష్పుత్రవంతు లగుదురు. ఈ ధర్మముల నిట్లుపదేశించి కృష్ణ ద్వైపాయనుండు స్వాశ్రమంబున కరిగెను. ఆ దంపతులు వినిన యట్లాచరించి సుపుత్రవంతులగుచు యిహలోకంబున నిరతి శయసుఖం బనుభవించి వైష్ణవపదంబు నొందిరి.

వైకుంఠలోక ప్రాపకములయిన పుణ్యకర్మములు మహా నియ గుణగరిష్ఠుఁడగు శౌనకుఁడు వైకుంఠలోక ప్రాపకములైన పుణ్యకర్మవిశేషములను సవిస్తరముగాఁ జెప్పుమనిన నప్పలు కుల నాలకించి హర్షసమేతుండై సూతుం డిట్లనియె. వేదా ధ్యయనంబును, వేదవిహితాగ్ని హోత్ర తపస్సత్యవచనంబు లును, వైశ్వదేవాతిథి పూజనవాపీకూప తటాకారామ దేవా లయాది నిర్మాణంబులును, ముముక్షు జనాదరణీయంబులు గావున, భగవదర్పణబుద్ధిచే నాచరింపఁ బడినయెడల వైష్ణవ పదాధిరోహణమునకు సోపానపరంపర యగును. బ్రాహ్మణుని కొఱకైనను, శ్రీమహావిష్ణువు కొఱకైనను, శ్రీశంకరునికైనను మద్విశాలమయిన గృహమును సమర్పించినను, నట్టిసుజనులు సకలపాపవర్జితు లగుచు శ్రీవిష్ణులోకమందును నీశ్వరలోక మందును సత్యసౌధనివాసులయి సురయక్షగరుడగంధర్వ కిన్నర

సిద్ధసాధ్య విద్యాధరులచే నుతియింపంబడుచు శివకేశవాదు లోకములయందు నిరతిశయ సుఖ మనుభవించెదరు. పృథివీ రేణువులనైనను, వర్షోదక బిందుజాలము నైనను లెక్కింప వచ్చుగాని దేవబ్రాహ్మణస్థాపన ఫలమును గమలభవుండైనం జెప్పం జాలండు.

తొల్లి ద్వాపరంబునం గమలాసనుండు నారదునకు యానతిచ్చిన యొక యితిహాసమును జెప్పెద వినుండు. సుకేశియు, సుమధ్యయు, చారుహాసినియు, చపలాక్షియు నగు నొక వారాంగన క్రొక్కారు మెఱుంగుబోలు మేనితోను గ్రిక్కిఱిసినపాలిండ్లతోను గ్రేగంటిచూపులతోను, యౌవన వంతులును, శ్రీమంతులు నగు విటులను మోహితచిత్తులం గావించుచు, విటపంచనాచాతుర్యధురీణయై ధనము నార్జించుచు దివానిశంబుల రతిక్రీడలు సల్పుచు నుండెను. అట్టియెడ నొక్క-నాండా వారకాంత గ్రామబహిస్సరవర్తియగు నొక యుద్యానవన మందలి దేవాలయమును విటునకైన కాంతునకు సంకేతస్థాన ముగాం దెలిపి వీటీకరాగ్రయై యొక రాత్రియందు దేవాలయ మున కేతెంచి తాంబూలచర్వణమును జేయుచు విటుని సమా-వేశమును వేచియుండెను. అప్పుడు తాంబూల భక్షణావశిష్ట మైన సున్నముచే దేవాలయ శిలామధ్యభాగమందలి పల్లముగా నున్న దేశమును బూడినటుల రాసెను. పిమ్మట నావార కాంత "కాంతుండు రాండాయెను, వ్యాఘ్రభల్లూకాదులచేం బంచత్వము నొందెనో, లేక యన్యకాంతా సంగతుండాయెనో తెలియదు. నేనేమి చేయుదు" నని పరిలపించుచు నక్కడనే నివసించి యుండెను. ఆపిమ్మట నొక వ్యాఘ్రము నికుంజము

నుండి బయలువెడలి యాజారకాంత క్రిందఁబడి గోళ్లచేఁ
జీల్చి కంఠరుధిరమును పానముచేసి మృతినొందించి చనెను.
ఆజారకాంత వ్యాఘ్రమును జూచి, భయపడి, జీవిత మం
దాశనువిడిచి నారాయణస్మరణముఁ జేయుచు మృతినొందెను.
పూర్వకాల మహాపాపముల ననుసరించి యమకింకరులు పాశ
ముద్గర పాణులయి యమలోకమునకుఁ దీసికొనిపోవుట కుద్య
మింప నీలమేఘశ్యామలురును, పీతాంబరులును, శంఖ చక్ర
గదా పద్మ వనమాలాధరులును నగు విష్ణుదూత లేతెంచి
యమకింకరులను నిరసించి, రాజహంసయుక్తమయిన స్వర్గ
విమానమందు దివ్యదేహముతోఁ గూర్చుండ నియమించి
యిజ్జారకాంత దేవాలయ సుధాలేపన నారాయణస్మరణ
సుకృతములచేఁ బాపవిముక్తయై వైకుంఠలోక నివాసార్హమైన
దని వారికి బోధించి, వైష్ణవపదమును బొందించిరి.

యమకింకరులు వచ్చిన త్రోవం జనిరి. అబుద్ధిపూర్వక
మయిన సుకృతమే విష్ణులోకప్రాప్తికి హేతువైనది. శ్రద్ధా
భక్తులతో సుకృతము నాచరించు సుజనులు మోక్షంబు
నొందెద రననేల? పిమ్మట శమనకింకరులు విష్ణుదూత పరా
హతులయి యమాంతికమునకేఁగి యమధర్మరాజుతో జరిగిన
వృత్తాంతమును విన్నవించిరి. అప్పుడు యమధర్మరాజు చిత్ర
గుప్తునిం బిలిచి యీజారకాంత యేపుణ్యప్రభావముచేఁ బాప
విముక్తయై వైకుంఠలోకమును బొందెను వివరింపు మనినఁ
జిత్రగుప్తుం డిట్లనియె. దేవా! ధర్మరాజా! యీ జారకాంత
జన్మంబందినది మొదలనేక పాపంబుల నాచరించి శ్రీమంతులైన

విటుల ధనమంతయు నపహరించినది. ఒకప్పు డీవారవనిత రాత్రియందు సంకేతస్థానమైన దేవాలయమందుఁ బ్రవేశించి విటునిరాకను నిరీక్షించుచుఁ దాంబూలభక్షణ మొనరించుచుండెను. తదనంతరం బాభక్షణావశిష్టమైన సున్నమును దేవాలయ శిలామధ్యభాగంబున రాసెను. పిమ్మట వ్యాఘ్ర మొకటి కాంక్షించుచు, హుంకరించుచు, మీఁదఁబడి గోళ్ళచేఁ జీల్చి కంఠమును గబళించి చంపెను. ఈనారకాంత వ్యాఘ్రమును జూచి భయపడి నారాయణస్మరణముఁ జేయుచు మృతి నొందెను. నారాయణస్మరణ, సుధాలేపనములచేఁ బాపవిముక్తయై, విష్ణులోకమును బొందెనని విజ్ఞాపనఁజేసినఁ జిత్రగుప్తుని పలుకు లాలకించి, ధర్మరాజు భటులతో నవ్యాపారసక్తుఁడై యుండెను. ఈ యధ్యాయమును భక్తితో వినువారును, బఠించువారును, సర్వపాపనర్జితులై శ్రీహరి మందిరము నొందఁ గలరు.

రాధా జన్మాష్టమీ మహిమ

నరు లేకర్మముచే సంసారసాగరమును దాఁటి గోలోకము నొందెదరు. అట్టి కర్మమును, రాధాజన్మాష్టమీ మహాత్మ్యమును నాకు వివరింపు మనిన నారదమునకు బ్రహ్మదేవుండు చెప్పినట్లు సూతుండు శౌనకాదుల కిట్లనియె.

పూర్వకాలంబున నారదుండను సత్యలోకంబున కేఁ తెంచి రాధాజన్మాష్టమీ వ్రతంబాచరించు వారి కేమిఫల మగును? ఈ వ్రతమును జేయని వారి కేమి దోషము? ఈ వ్రతం బాచరించి యెవరు విశేషమగు ఫలము నొందిరి? నాకు బోధింపుమనిన

బ్రహ్మదేవుం డిట్లనియె. రాధాజన్మాష్టమీ వ్రతమును జేయు వార లనేక జన్మార్జితంబులైన బ్రహ్మహత్యాది మహాపాతక విముక్తులై రాజహంసయుక్తంబైన స్వర్ణవిమానము నధిష్ఠించి గోలోకమున రాధాకృష్ణ సమీపమందు నివసింతురు. ఈ వ్రతమున కింతఫలము కలదని సమగ్రముగా బోధింప శ్రీహరి సమర్థుఁడుగాని యితరు లసమర్థులు ఐనను నాకుఁ దెలిసినంత వఱకు సంక్షేపముగా బోధించుచున్నాను. ఏకాదశీ వ్రత సహస్రంబును, మేరుతుల్య స్వర్ణదానంబును, కన్యాదానసహస్రంబును, గంగాది సర్వతీర్థస్నానంబును, నిరుపమానమగు ఫలము కలవి. వీనికంటె రాధాజన్మాష్టమీ పుణ్యంబు శత గుణాధికంబై యలరారుచున్నది. ఈవ్రతము హేలగా నశ్రద్ధగాఁ జేసినను, నవేక కులాన్వితుండై విష్ణుసదనమును బొందును. ఈ యర్థంబునం దొక్క పురాతనేతిహాసంబుఁ గలదు, దానిం జెప్పెద.

పూర్వకాలంబున నొక పురవరంబున సుకేశియు సుందరాంగియు చారుహాసినియు నగు నొక నారకాంత యౌవనవంతులును శ్రీమంతులును నగు విటులను రావించి తన హావభావ విలాసములచే వారిని వంచించి తన చాతుర్యముచే ధన మార్జించుచు వారిని నల్పుచుండెను. అట్టియెడ నొక్కనాఁడా వారకాంత విశేషమైన ధనకాంక్షచే నన్యనగరంబుఁ బ్రవేశించి స్వేచ్ఛగా విటులతో విహరించుచుండెను. ఒకప్పుడు సుందరమైన దేవాలయసమీపంబున రాధావిగ్రహపూజ లొనరించుచు నృత్తగీత మృదంగాది వాద్యంబుల సేవించుచున్న రాధాష్టమీ వ్రతపరులైన భక్తవర్యుల గాంచి, యవ్వార

కాంత యాప్రదేశమునకుం జని యతి కుతూహలాన్వితయై
వినయముతో నిట్లనియె. ఓ పుణ్యాత్ములారా! మీ రే దేవ
తను బూజించుచుంటిరి? ఎట్లు పూజింపవలయును? ఈ
పూజకు ఫలం బేమి? ఆ పూజావిధిని నా కుపదేశించి నన్ను
కృతార్థురాలిం గావింపరే యని ప్రార్థింప నప్పలుకు లాలకించి
యా వ్రతపరులైన భక్తవర్యు లిట్లని చెప్పందొడంగిరి. ఈ
వ్రతము రాధాజన్మాష్టమీవ్రతము. పెక్కండ్రు వేల్పులు నెల్ల
భక్తితో నీ వ్రతము నాచరించి యభీష్టసిద్ధులం బడసిరి. ఇది
యనంత ఫలదంబు. దూరీకృత దురితంబు. పరమైశ్వర్య కార
ణంబు. ఈ రాధాదేవి భాద్రపదశుక్లాష్టమీతిథిని దివాభాగం
బున వృషభానుండను రాజు యజ్ఞార్థము భూమిని శోధించు
సమయమున హలముఖకర్షణముచే నాగ పేటికయందు దివ్య
రూపముతో నావిర్భవించి ప్రత్యక్షమాయెను. అప్పుడా వృష
భానుండు సంతుష్టాంతరంగుండై తన భార్యకు దివ్యరూపాన్విత
యైన శ్రీ రాధికాదేవి నిచ్చి పుత్రికాభావముతోఁ బాలింపు
మని యానతిచ్చెను. అప్పు డా భార్యయైన కలావతి యమిత
ప్రేమతోఁ బెంచుచుండెను.

ఈదిన మిప్పుడు సంప్రాప్తంబయ్యెను. గంధపుష్ప
ధూపదీపాదులచే శ్రీరాధికాదేవిని మేమందఱము పూజించు
చుంటిమి. రాధాజన్మాష్టమీ వ్రతాచరణంబుచే బ్రహ్మహత్యా
మహాపాతకోపపాతకంబు లన్నియు నశింపఁగలవనిరి. తద్వచ
నంబు లాకర్ణించి యవ్వారకాంత వారితోఁ గూడ యథావిధిగాఁ
దద్వ్రతం బాచరించి పరిశుద్ధయై మఱికొంత సమయమున
సర్పదష్టయై మడిసెను. ఆపిమ్మట యమాజ్ఞచేఁ బాశముద్గర

పాణులై యమదూతల తోలించి, యాకారవనితను దీసికొనిపో
నుద్యమింప వారిని నిరసించి శంఖచక్రగదాధరులైన విష్ణుదూత
లేతెంచి రాజహంస యుక్తంబైన స్వర్గవిమానము నధిష్ఠింపఁ
జేసి, గోలోక నివాససౌఖ్యమును గలుగఁజేసిరి. ఈవ్రతంబాచ
రింపని వారు, సంసార దుఃఖముల ననుభవించుచు జననమరణ
ప్రవాహమును నొందుదురు. పూర్వకాలంబున నొకప్పుడు భూమి
దైత్యాసుర భారమును సహింపలేక మిక్కిలి దుఃఖించుచు,
సత్యలోకంబున కరిగి బ్రహ్మదేవునితోఁ దన వృత్తాంతమును
విన్నవించెను.

అక్కమలభవుండు తద్వృత్తాంతము నాలకించి, భూమి
నూరార్చి, దేవగణంబులతో విష్ణువు చెంగటికేగి, ధరా
వృత్తాంతమును సవిస్తరముగా విన్నవించెను. అట్టియెడ గోలోక
నాథుండైన శ్రీకృష్ణుండు రాధికాదేవిని బిలిచి నీవు మర్త్య
లోకమున నవతరింపుమని యానతిచ్చి, నేను భూలోకమం దవత
రించి, దుష్టనిగ్రహ, శిష్టపరిపాలనంబు లొనరించి, భూభారమును
బోఁగొట్టెద నని, బ్రహ్మాది దేవతాగణంబులకుఁ దెలిపి, వారిని
దమ తమ నెలవులకుఁ బనిచెను. శ్రీరాధికాదేవియు గోలోక
నాథుని యాజ్ఞను శిరసునవహించి, భూలోకమున కేతెంచి,
హలముఖకర్షణముచే శోధించు యజ్ఞభూమియం దావిర్భవించి
కలావతీవృషభానుల కమందానంద సందోహదాయకంబైన
దారికారత్నమై, రాధాజన్మాష్టమీ వ్రతపరులైన భక్తవర్యు
లచే నర్పితంబులగు గంధపుష్పధూపదీప నైవేద్యాదుల
గ్రహించుచు సేవింపఁబడుచుండెను. పిమ్మట గోలోకనాథుం
డైన శ్రీకృష్ణుండును, సత్యసంధుండు గావునఁ దనప్రతిజ్ఞను

సారము భూలోకంబున వసుదేవగృహంబున దేవకీతనయుండై యవతరించి, దుష్టశిక్షణ శిష్టపరిపాలనంబు లొనర్చి, బ్రహ్మేంద్రాద్యమరగణ ప్రార్థితుండై శ్రీరాధికాదేవితో గోలోకమున కేగి చిదానందమయుండై యుండె. ఈ యధ్యాయార్థమును వినినను, పఠించినను గోలోకనివాస సుఖము సంభవించును.

దూర్వాస శాపంబుచే నింద్రుండు పదభ్రష్టుండగుట

శౌనకుండు సముద్రమథన వృత్తాంతమును జెప్పుమనిన సూతుం డిట్లనియె. పూర్వకాలంబున మహాతపస్వియు, తేజస్వియు, నీశ్వరావతారుండును, బ్రహ్మర్షియు నగు దూర్వాసుండు లోకప్రభు సర్వేశ్వరుని బూజించి కైలాసగిరివలన నిర్గమించి వచ్చుచు స్వర్గలోకంబున కేతెంచి దేవేంద్రుని గని పరమేశ్వరునిచేఁ బ్రసాదరూపముగా సమర్పితంబైన పారిజాత కుసుమ మాలిక నిచ్చెను. ఆ మాలికను గైకొని దేవేంద్రుండశ్రద్ధతో నైరావత కుంభస్థలోపరిభాగ మందుంచెను. అప్పు డైరావత మా పారిజాత కుసుమ మాలికను దన తొండాగ్రముచే నాకర్షించి నేలఁ బడవైచి పాదముచే ద్రొక్కి మూఁడుముక్కలుగఁ జేసి విసర్జించెను. దానిజూచి తీవ్రక్రోధోద్దీపిత మానసుండై దుర్వాసుండు, త్రైలోక్యశ్రీమదాంధుండవై నన్నవమానించితివి కావున నీవు భ్రష్టశ్రీకుండవు కమ్మని శపియించి స్వాశ్రమంబున కరిగెను.

అటుపిమ్మట భువనత్రయంబునంగల దేవాసురమనుష్యు లందఱు దుర్వాసుని శాపంబుచే లక్ష్మీకటాక్ష విరహితులయి

దుఃఖపరితాపపీడితులయి సంచరించుచుండిరి. దేవేంద్రుండు నందనవన విహారసమయంబున దుర్వాసునిచే నిర్విఘ్నంబున శప్తుండై స్వగృహాభ్యంతరంబున కరిగెను. అట్టియెడ ననావృష్టిచే జలాశయంబు లన్నియు శుష్కించినవి. సమస్తవృక్షంబులు పుష్పఫల వర్జితంబులై యుండిపోయినవి. దేవాసురమునివరు లందఱు దుఃఖపరితాపార్దితులయి సత్యలోకంబున కరిగి కమలాసనునితో నీ వృత్తాంతమును విన్నవించిరి. అక్కమలభవుండు వారి వాక్యంబుల నాలకించి వారి నూరార్చి యమరభృగ్వాది మునిగణంబులతో క్షీరసాగరతీరంబున కరిగి నారాయణాష్టాక్షరీ మంత్రమును జపించుచు నప్పుండరీకాక్షుని ధ్యానించెను. అట్టి యెడఁ బీతాంబరుండును, చతుర్బాహుండును, శంఖచక్రగదాధరుండును, జగదీశ్వరుండును, పుండరీక నిభేక్షణుండును, సంసార సాగరోత్తారకుండును, వనమాలా విభూషితుండును, శ్రీవత్స కౌస్తుభాలంకృతుండును ప్రసన్నుండును నగు భగవంతునిం గాంచి బ్రహ్మాద్యమరగణంబులును భృగ్వాది మునిగణంబులును జయశబ్దపూర్వకంబుగా నమస్కరించి నుతియించిరి. అప్పుండరీకాక్షుండు వారి స్తుతివాక్యములను విని నేను శరణాగతరక్షకుండను వరదుండను అభీష్టవరము నొసంగి రక్షించెద; ఏ కారణంబువలన మీ రిటకు వచ్చితిరనిన, దేవా! నీవు దయాసముద్రుండవు; సకలలోక రక్షకుండవు; సదేవాసుర మానుషంబైన జగత్త్రితయంబు బ్రహ్మర్షి శాపంబుచే సంపద్విహీనమై దుఃఖార్దితమై కుందుచుండె. ఈ త్రైలోక్యంబును దుఃఖశోకాదుల నెడఁబాసి ప్రోవుమని వేఁడుచున్నాము. నీకుఁ గాక యీ త్రైలోక్య రక్షణం బన్యుల కసాధ్యంబని ప్రార్థింప,

బ్రహ్మేంద్రాద్యమరగణంబులతో నక్కమలానేత్రుం డిట్లనియెను.

ఓ దేవతలారా! సకలలోకమాతయగు నయ్యిందిరాదేవి బ్రహ్మర్షిశాపంబుచే నంతర్థానమునొందెను. అయ్యిందిరా కటాక్షంబుచే త్రైలోక్యంబు సకలైశ్వర్య సంయుతంబగు మీరలందఱు దైత్య గంధర్వ యక్ష కిన్నరాది సహితులరయి మందరగిరి వరంబును పెల్లగించి తెచ్చి సర్వౌషధులతో దుగ్ధసాగరంబునఁ బడవైచి దైత్యులతోఁ గాద్యావసరంబున భుజంగమము మూపికమున కొదిగినభంగి దైత్యులతోఁ జెలిమి చేసి యా మందరగిరిని గవ్వముగాఁ జేసి సర్పరాజమును త్రాడు సేసి మీరలందఱును నా సాహాయ్యముచేఁ దరువుఁడు, ఫలము మీకు సిద్ధించును. పాపమతులైన దైత్యులు ఫలరహితులై బహుళదుఃఖములఁ బడుదురు. ఇవ్విధంబున మథించు సమయమున ముందుగా హాలాహాలవిషము పుట్టఁగలదు. దానివలన మీరు వెఱవవలదు. అలసట యేమియు లేక క్రమంబున నఖిలార్థములు గల్గు. జగన్మాతయగు నయ్యిందిరాదేవి మీకు సకలైశ్వర్యముల నొసఁగి ముల్లోకములను రక్షించునని యానతిచ్చి యాకమలాక్షుం డంతర్హితుండయ్యెను. అపుడు సురాసురు లమృతమథన ప్రయత్నముం జేసిరి.

సముద్ర మథన వృత్తాంతము

అనంతరం బా దేవతలందఱు పురుషోత్తమ శిక్షితంబైన నీతిమార్గంబున నసురగణంబులతోఁ బ్రియవాక్యంబులు పలికి సంఖ్యంబు నెఱపి పరమోద్యోగంబున సుధా సంపాదనాయత్త

చిత్తులై యైకమత్యంబున సమందగమనంబున మందరనగంబు
నను జని, వాఁడిగానూఁజిన నుద్దాలప్రముఖ సాధనములచేఁ
గొంతద్రవ్వి బాహువులచేఁ బీడించి, కదిలించి, పెకలించి,
పృథులహస్తంబుల మీఁదికి నెత్తి భారమధికంబు, మఱవక
పట్టుఁడు పట్టుఁడనుచు సురాసుర సంఘంబు లమందగతిని
మందరనగంబును దెచ్చి జలరాశిలోఁ బడవైచి యా మందర
గిరిని కవ్వముగాఁ జేసి సర్పరాజును త్రాడుగాఁ జేసి తరువ
నారంభించిరి. అట్టియెడ రొంపలో నాటిన స్తంభంబువలె
నిటునటు గదలక పాతాళపర్యంతము దిగిపోయిన మందరాచల
మును గాంచి వారు వెఱచుచు సర్వాంతర్యామి యైన నారా
యణుని దలంచి నుతియించిరి. భక్తజనపరిపాలన పరాయణుం
డగు నారాయణుం డట్టియెడ నానావిధ దీనాలాపంబు లాక
ర్ణించి దేవగణరక్షాపరత్వంబు నంగీకరించి వేంచేసి కూర్మ
రూపుఁడై జలరాశిం జొచ్చి దిగఁబడిన మందరాద్రిని మీఁదికి
నెత్తె దేవగణంబులకు సహాయుఁడై వారితోఁ గూడఁ దరువ
నారంభించెను.

అట్టి సమయంబున దుస్సహంబైన పెన్కుమంటలతోఁ
హాలాహలవిషంబు పుట్టి గహనంబుల దహించి నిఖిలజనపుంజం
బుల భస్మంబుఁ జేసి యంగంబులం గోలాహలంబు సేయుచున్న
సమయంబునఁ గైలాసవాసియగు పరమేశ్వరుని దేవగణం
బులు ప్రార్థింప దయార్ద్రహృదయుండై వారల కభయంబిచ్చి
స్వహృదయాంబుజమందు శ్రీనారాయణుని స్మరించి ప్రణవాది
చతుర్థ్యంతాన్వితంబును నమఃపదాంతంబును "అచ్యుతానంత
గోవింద" యను నామత్రయ మహామంత్రమును జపించుచు

హాలాహాలవిషమును మ్రింగి కంఠంబున ధరియించి సదేవాసుర మానుషంబైన త్రైలోక్యంబును రక్షించెను. కావున గరళ కంఠుడని ప్రసిద్ధిం గాంచెను. ఈ నామత్రయ మహామంత్ర మును శ్రద్ధతో జపించు భక్తవరులు వ్యాళవృశ్చిక దావానల వ్యాధ్యాది దుఃఖముల నెన్నడును బొందఁజాలరు. కావున నీమహావ్యాధి ప్రశమనవిద్యను జపించి శంకరుఁడు హాలాహాల విషమును భరించెను. పిమ్మట నెత్తినికన్నులును శిరస్సైన వచ్చు నెంత్రుకలును గలిగినదియు, దారిద్ర్య దుఃఖదాయకమైన దియు నగు జ్యేష్ఠాదేవి జనించి నసేమి చేయవలయు నని పలి కిన నప్పలుకు లాలకించి యమరగణం బిట్లనియె.

నిష్ఠుర భాషణంబును ననృతంబును సంధ్యాకాలాశనం బును లశునాది నిషిద్ధవస్తు భక్షణంబును జేయువారి గృహ ముందు నివసింపుము. మఱియు గురుదేవతాతిథిపూజావిరహి తంబును వేదాధ్యయన శూన్యంబును దానధర్మ వర్జితంబును దంపతికలహాపేతంబును బరదార పరధనాపహారాసక్త జన నివాసంబును సదాచారవర్జితంబును నగు సదనంబుల దారిద్ర్య దుఃఖముల నిచ్చుచు నివసింపుము. ఇట్లాదేశంబున నాజేష్ఠ దేవగణంబు మరల దైత్యగణంబుతోఁ బాలకడలిం దరువ సాగెను.

మోహినీ రూపధారియగు శ్రీహరి దేవదానవులకు అమృతము పంచుట

మఱియు నా క్షీరసాగరమును సురాసుర గణంబులు దరుచుచున్న సమయంబున నైరావతము నుచ్చైశ్శ్రవంబు నుది

ప్రవాహము సురసురభియుఁ జింతామణియు నప్సరోగణంబును సకలజగన్మాతయగునయ్యిందిరాదేవియుఁ గుముదబాంధవుఁడైన చంద్రుండును నమృతకలశ హస్తుండైన ధన్వంతరియు నావిర్భవించిరి. అట్టిదగు నైరావత తురగోత్తమ సురద్రుమంబులును సురసురభి చింతామణ్యప్సరోగణంబులును స్వర్గలోక భూషణంబులై విరించి యనుమతంబున దేవేంద్ర భోగ్యంబులయ్యెను. పిమ్మట నారాయణుని నెల్లరుందఱు నీవు జగజ్జనకుండవు. కావున సర్వలక్షణశోభితయు సకలజగన్మాతయు నగు శ్రీమహాలక్ష్మిని బరిణయంబై ముల్లోకములను రక్షింపుమని ప్రార్థింప నప్పుండరీకాక్షుండు పరిణయంబున కంగీకరించెను. ఆసమయంబున మహాలక్ష్మి తద్వృత్తాంతము నాకర్ణించి నాకు జ్యేష్ఠురాలైన యలక్ష్మి పరిణయంబైన పిమ్మట నాపరిణయంబు గావలయు నని చెప్పినఁ దద్వచనంబు లాకర్ణించి మహావిష్ణువు వల్లెయని యుద్దాలకుఁ డను నామునీంద్రునకొకమహర్షి కిచ్చి వివాహంబు గావించి యయ్యిందిరా కరధృతంబగు సువర్ణ కమలమాలికను గంఠంబున ధరియించి సకలజగన్మాతయగు నయ్యిందిరాదేవిని బరిణయంబయ్యెను.

ఆ మహాదేవిని వక్షస్థలంబునఁ జేకొని యంబుజ భవాద్యమరగణాది సహితుండై నారదాది దేవర్షిగణంబు పరమహర్షంబుతోఁ గీర్తింప, సిద్ధవిద్యాధరాదులు నిజబిరుదపద్యంబు లుగ్గడింప గంధర్వులుపాడఁగా నప్సరసలాడఁగా మరకతమాణిక్య వజ్రవైడూర్య గోమేధికనీల పుష్యరాగమయ సప్తప్రాకార గోపురంబులును, పద్మరాగరత్నరాజి విరాజమాన ద్వారంబులును, వజ్రమయ కవాటంబులును, నింద్రనీలమణిమయ సోపా

వాంచిత సువర్ణకమల కల్హార సితేందీవర శోభిత సరోవరంబులును గలిగి నిరుపమానప్రభాభాసురంబైన వైకుంఠధామంబున కరిగి నవరత్నఖచిత స్వర్ణసింహాసనాసీనుండును, దివ్యమణికోటి సంఘటిత కిరీటుండును, మణిమేఖలావేష్టిత కటిప్రదేశుండును, ననంతగరుడ విష్వక్సేనాది భక్తజనపరివృతుండును, శ్రీవత్స కౌస్తుభాలంకృత వక్షుండును, సుదర్శన పాంచజన్య కౌమోదకీ నందక శార్ఙ్గహస్తుండును, పీతకౌశేయాంబర ధరుండును, నీల నీరద సన్నిభ కాయుండును, కరుణాపూరితాలోకనుండును, సమస్త కల్యాణగుణాభిరాముండును, పుండరీక నిభేక్షణుండును నగు శ్రీమన్నారాయణుం డయ్యిందిరాదేవి యతులిత భక్తిశ్రద్ధాన్వితయై కావించు చరణసేవల నంగీకరించుచు సదానందమయుండై యలరారుచుండె. ఆసమయంబున ననుపమప్రభల వెల్లగను చావులేని మనుగడ నొసంగు మనుజులకు సౌన్దర్యరాశి చేత నున్న యమృతకలశముం జూచి సురలం దిరస్కరించి పుచ్చుకొనిరి. తదనంతరం బాసురలు వెఱచి హరిని నుతియించి ప్రార్థించిరి. ఇట్లు శరణాగతులైన వేల్పుల దైన్యం బవలోకించి భక్తజనాభీష్టప్రదుండు గావున నప్పరమేశ్వరుండు సాక్షాత్కరించి మీరలు దుఃఖింపవలదు. నామాయాబలంబుచే మీ యర్థంబు మరల సాధించెదనని పలికి రాకేందుమండల సన్నిభ వదనంబును రంభాస్తంభ సంకాశంబులైన యూరుయుగ్మంబును సువర్ణకంకణాది శోభితంబులైన కరంబులును ముక్తాహార శోభితంబైన వక్షోజంబులును, స్వర్ణకింకిణీమేఖలావిలంబమాన కటిప్రదేశంబును, రత్నమంజీరనాదంబును నొప్పఁ గ్రొక్కారు మెఱుంగుబోలు మేనితో భాసురంబైన జగన్మోహినీరూపంబు

దాల్చి కాశ్యపయని మఱుఁడిమని నాపులు గల్పించి మెల్లని నగ
వులచే మేనులమఱపించి కుచకలశవక్షోజంబులు గానిపింప
బయ్యెద జాఱవిడిచి క్రీఁగంటి చూపులచే నసురపుంగవుల
మోహపరవశచిత్తులంజేసి [illegible] విలాసములచే వర్తించు
చుండెను.

అట్టిమోహ [illegible] గాఢమోహితులై
మేమందఱము కశ్యపసంతతి [illegible]రము. దాయాదులము.
ఏకార్థ సంగతులగు మాకు [illegible] యర్థంబు [illegible]
[illegible] పాలుఁజూపు
లతో [illegible] మొగమెత్తి
యిట్లనియె. సుందరులగు పురుషులఁ గని వారినివంచించి పొం
దెదనా యందు నిజము పుట్టుట యత్యాశ్చర్యకరంబు. పెద్దలు
మావంటి కాముకుల విశ్వసింపరు. కానింక నా నేర్పుకొలఁది
మీకు విభజించి యిచ్చెదను. [illegible] నాచేత కీయమృత
కలశము నిండనిన సత్తుగుణమూర్తికి దానవు లమృతంపుఁ గడవ
నిచ్చిరి.

ఇట్లు సుధాకలశంబు నందికొని మందస్మిత భామిని
[illegible] మేలుగీడనక నేను
[illegible] సంగీకరించుట కర్తవ్యంబని నాగికిఁ
[illegible] యని సురాసురగణంబు లుపవసించి
[illegible] లాచరించి విప్రులకు గోభూ
[illegible] గైకొని ధవళ
వస్త్రంబుల నరియించి [illegible] మృగమదచందన
ధూపదీపాలంకృతంబగు [illegible] సువర్ణశాలామధ్యంబు

నఁ బ్రాగగ్రకుశాసనంబులం బూర్వదిగ్భాగమునఁ గూర్చుండి యున్న సమయంబున సుందరీస్వరూపుఁడైన నారాయణుండు వాము లకు బాలుపోసిన మాడ్కి నసురుల కమృతము పోయుట పొసఁగదని మనంబున భావించి, రెండు పంక్తులుగా నేర్పరించి దైత్యులను వేఱొకచోటఁ గూర్చుండఁ బెట్టి యిట్లనియె.

దైత్యులారా! మీరాగు సిగ్గుపడకుఁడు. తడవుసేయక వత్తు ననుచు చనుఁగవ [illegible] ములచేఁ జూచి, చిఱునగవులచే మనములను మఱపించి క[illegible] జాణమాటల మోహపెట్టుచు, సురగణంబుల నవలోకించి తడవుసేయుఁగ త్రాగుఁడని యమృతమును విభజించి యిచ్చెను. అపు డసురవరులు మానసమున [illegible] బంచిపెట్టినదని చెప్పి [illegible] బంచి యిచ్చెను. ఐనను మనలను వంచనఁ జేయదు. ఆనాఁ డేల మాటదప్పును. మనము వేగిరపడిన, మాటలాడదో, మఱి చూడకుండునో, చనుఁగవఁ గప్పునో, యని ప్రణయభంగ భీతిచే బద్ధులగుచు నూరకుండిరి [illegible]. ఆసమయమున నమరగణంబులోఁ బ్రవేశించిన యొకరక్కసుఁడు పీయూషపానంబు సేయుచుండ, చంద్రభాస్కరులు కనుసంజ్ఞ సేయ నారాయణుండు సుదర్శన చక్రంబుచే వాని శిరంబు ఖండించెను. అయ్యది సుధాస్పర్శంబున నమరత్వమును జెందెను.

అపుడు బ్రహ్మవిష్ణ్వాద్యమరులు వాని శిరంబును రాహువుగాను కబంధంబును కేతువుగాను చేసి పట్టి గౌరవించిరి. వారుభయులు పర్వములందు వైరంబు దప్పక చంద్రా

దితో్యలం బట్టి బాధించుచుందురు. సూర్యచంద్రమండల
ములకధోభాగంబున రాహుకేతువులు సమముగా సంచరించు
పర్వకాలము గ్రహణసమయ మనఁబడును. రాహువు సర్ప
దేవతాకమగుటచేఁ దదాచ్ఛాదనము సర్పగ్రాసమనఁ బడు
చున్నది. సూర్యచంద్రోపరాగ సమయమున సర్వతీర్థంబులు,
గంగాసమంబులు, సర్వవిప్రులు వేదవ్యాససములు, సర్వదా
నంబులు, భూదానసమంబులు. అపు డాచరించిన సర్వపుణ్య
కర్మములు సకల పరితాపక్షయం బొనరించి విద్యాధనాదిలాభ
మును గలుగఁజేయును. అటుపిమ్మట నొక నిమిషమాత్రంబైన
నసురగణంబునకుఁ జిక్కకుండఁ జేసి సకలసుధారసము నమర
సంఘములకుఁ బోసి హరి తనపూర్వాకృతిం దాల్చెను. అపుడు
దానవశూరు లందఱు హరి కపటముచే మనలను వంచనచేసె
నని క్రోధోద్దీపిత మానసులై దేవగణంబుతో యుద్ధమును జేసి
హరిసుదర్శనాస్త్ర ప్రభావముచేఁ బరాజితులై యతిదుఃఖము
తోఁ బాతాళమున కరిగిరి.

శ్రీనాథానుగ్రహ విముఖులగు వారలభీష్టార్థము నొం
దఁజాలరు. కమలనాభుని శరణంబు వేఁడిన జనులు నిత్యకల్యాణ
సంయుక్తులై యైహికాముష్మిక సుఖములం బొందెదరు.
కావున నింద్రాద్యమరగణంబులు చతుర్దంత గజాదిశ్రేష్ఠ వస్తు
వులను బొంది స్వర్లోకంబున నిరతిశయ సుఖ మనుభవించుచు
నివసించిరి. పురాణేతిహాస సారంబగు దీనిఁబఠించువారును విను
వారును విగతపాపులయి, యిహపరసౌఖ్యముల నొందెదరు.

మార్గశీర్ష మాస మహాలక్ష్మీ వ్రత మహిమ

శౌనకుండు సర్వసౌభాగ్యప్రదంబును పుత్రపౌత్రాభివృద్ధికరంబును నగు లోకోత్కృష్ట వ్రతంబును వివరించి బోధింపుమనిన సూతుం డిట్లనియె. పూర్వకాలంబున ద్వాపరయుగమందు సౌరాష్ట్రదేశమందు సకలసంపదలకు నాకరంబైన నగరరాజం బొకండు గలదు. దానిని భద్రశ్రవుం డను రాజు పరిపాలించు చుండెను. ఆరాజునకు ననేక పుత్రులు కలిగినపిమ్మట క్షీరసముద్రమునకు మహాలక్ష్మియంశచే శ్యామబాల యను కూతురుగ యవతరించెను. ఆ రాజేంద్రుం డతిప్రేమతో సుచంద్రికయను ధర్మపత్నింగూడి సకల సౌభాగ్యభాగ్యంబుల ననుభవించు చుండెను. అంత నొక్కనాఁ డిందిరాదేవి భక్తవాత్సల్యముచే భూలోకంబున కేతెంచి భక్తుల రక్షింపదలంచి బ్రాహ్మణ సువాసినీరూపంబు దాల్చి రాజభార్యాంతఃపుర సమీపంబున కరిగి రాజభార్యానుమతంబున లోపలం బ్రవేశించి యామెచే నీయఁబడిన సింహాసనంబునఁ గూర్చుండెను. పిమ్మట నారాజభార్య యతులిత భక్తితో నమస్కరించి మీరాకకుఁ గారణంబెద్ది వివరింపు మనిన నయ్యింతి [illegible].

పూర్వజన్మంబున నీవు గొప్పధనికుండగు వైశ్యుని భార్యవై సకలదానధర్మంబులఁ జేయుచు నిత్యవ్రతసంయుక్తవై దాసీదాసజనంబులు గొలువ సర్వసౌఖ్యంబుల ననుభవించు చుంటివి. అట్టియెడ నొక్క దినంబున భర్తతోఁ గలహించి భర్తృతాడితవై గృహబహిర్భాగంబున కేతెంచి రోదనంబు సేయుచుంటివి. ఇట్టియెడ మహాలక్ష్మి బ్రాహ్మణస్త్రీ

రూపంబుతో నీ సమీపంబునకుఁ జనుదెంచి నీ వృత్తాంతం
బాద్యంతంబుగా నాకర్ణించి వెఱవకుము నీవు దుఃఖింపవలదని
యూరార్చి మార్గశీర్షమందలి గురువారంబున గంధపుష్పా
ద్యుపచారంబులచే మహాలక్ష్మిని బూజింపుము. మొదటి
వారంబున కృసరాన్న క్షీరాన్నములను, రెండవవారంబున
శర్కరామిశ్రిత గోధూమాపూపంబులను, మూఁడవవారంబున
లవణాపూపంబులను నాల్గవ వారంబున దధ్యోదనంబును నివేద
నఁ జేయవలయును. ఇట్లు భక్తితోఁ బూజించు వారనర్ఘ్య
రత్నకనకోజ్వల భూషణానులేపనంబులు ధరియించి
ప్రాకారపరివేష్టితంబైన సౌధాగ్రభాగంబున నివసించి పుత్ర
పౌత్రాది సకల సుఖముల నొంది వర్తింతురని యానతిచ్చి
యంతర్ధాన మాయెను. ఆమహాదేవి నట్లే పూజించి సకల
సౌభాగ్యభాగ్యంబులననుభవించి పంచత్వమునొంది యాదేవతా
కటాక్షంబున మీరిద్దఱును రాజదంపతులై మణిముక్తాధనా
దులను, దీర్ఘాయురారోగ్యైశ్వర్యాదులను బొంది నిరతిశయ
సుఖంబున వర్తించుచుండిరి. మార్గశీర్ష గురువార మహాలక్ష్మి
పూజాప్రభావంబు పూజ్యంబగు రాజ్యంబు సేయుచుఁ బురందర
విభవంబు నొంది విమానమంటప ప్రాకారప్రాసాదసౌధ చంద్ర
శాలాంగణాది వివిధభవనంబుల నివసించుటకుఁ గారణంబయ్యె.
ఈ జన్మంబునఁ గూడ మార్గశీర్ష గురువారంబుల నయ్యిందిరా
మహాదేవిని బూజించి యిహపరసుఖంబుల ననుభవించి
వైకుంఠ లోకసుఖము నొందఁగలవని బోధించిన, నప్పలుకు
లాలకించి రాజభార్య రాజ్యమదగర్వాన్వితయై కాలితోఁ బునం
[illegible]బు మహాయోగంబు చందంబునఁ గ్రూరదృష్టితోఁ

జూచుచు [illegible] దయవచ్చునంతటి [illegible] [illegible]
చేయుచుండె [illegible] నుండెను.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]. [illegible] [illegible] మణి
[illegible], [illegible] [illegible], [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible]. [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ధనంబును మడిసె. ఇట్లు ధనంబున రాజదంపతు లిరువురు నన్న
వస్త్రవిహీనులై నానాదుఃఖంబుల పాలైరి. ఈ రాజదంపతు
లకు షోడశాబ్దంబులు వయసుగల శ్యామల యను బాలికా
రత్నము గలదు. ఆబాలికారత్నము మార్గశిర మాసమందలి
గురువారంబుల లక్ష్మీనారాయణులను గంధ పుష్ప ధూప దీప
నైవేద్యాదులచేఁ బూజించి యాలక్ష్మీనారాయణుల కరుణా
కటాక్షపాత్రంబై యనల్పభక్తితో ధ్యానవందనాదులు సల్పు
చుండెను. అట్టియెడ [illegible] [illegible] [illegible]
మణి మృగయా[illegible] [illegible] [illegible]
యారామంబు గని తత్ప్రాంతస్థిత [illegible] జలంబులు
దప్పిదీఱ నాస్వాదించి మెల్లనవీచు చల్లగాలిని సేవించుచు
విశ్రమించి చేడియలతో నయ్యారామంబున విహరించు
శ్యామలను గాంచెను. [illegible] [illegible] [illegible]
మదనశరవిద్ధుఁడై నిలుచుండెను.

ఇట్లు పరస్పరావలోకనంబుచే గాఢానురక్తు[illegible] [illegible]
[illegible]వారంబుచేఁ బరస్పరవృత్తాంతం బాద్యంతంబుగా నెఱింగిరి.

పిదప నా శ్యామలను సార్వభౌముం డగు నా రాజన్యచూడా
మణి గాంధర్వవిధిం బరిణయంబై యా బాలికను గౌరవం
బునఁ బెంచిన జననీజనకుల యనుమతిం బడసి నిజరాజధాని
కరిగి వివిధ మహోత్సవంబులతోను నృత్యగీత వాద్యంబుల
తోను, దన శుద్ధాంతంబునం బ్రవేశించి యక్కాంతామణితో
సకల భోగంబుల ననుభవించుచుఁ బరమానంద భరితుండై
యుండెను. జననీజనకులు జామాతృవిభవంబును బురవర
విభవంబుగా నాకర్ణించి తమ తనూజ సౌభాగ్య భాగ్యంబుల
శ్లాఘించుచు వారిభవనంబున కరిగి వారిచే సగౌరవంబుగా
సన్మానమునొంది యక్కడఁ గొన్ని దినంబు లానంద భరితాం
తరంగులై యుండిరి. ఇట్లుండి కొన్ని దినంబులు గడచిన పిదప
నల్లునితోను బుత్రికతోను స్వనగరమున కరిగెదమని చెప్పి
ప్రయాణమైరి. అప్పుడు కూతుఁరు దివ్యాభరణములను, గొన్ని
నాణెములను, బదులముగా నొక మందసంబున నుంచి తన తలి
దండ్రుల కిచ్చెను. వారా వస్తువులను గైకొని యింటికి వచ్చి
చూచుకొనిరి. అవియన్నియు నంగారములైనవి. వానిం జూచి
యాతలిదండ్రు లిరువురు మిక్కిలి దుఃఖించిరి. ఈవృత్తాంతము
నల్లుండును గూతుఁరును విని వారిచ్చటి కేతెంచి సిరినుంగార్చి
మహాలక్ష్మి తిరస్కారంబునఁ గలిగిన యనర్థంబును, నధిక
శ్రద్ధాభక్తులతోఁ జేయు నలుపు మార్గశీర్ష గురువారలక్ష్మి
పూజా ప్రభావంబును, వారికిఁ దెలిపి వారిచేత నాలుగు వారం
బుల సపర్యల నతిభక్తితోఁ యథావిధిగఁ జేయించి మహా
లక్ష్మీకటాక్షమున వారికి మఱియును స్వర్ణభూషణ దివ్యాంబ

రాది లాభమును, రాజ్యలాభమును, నెఱుఁగఁజేసి స్వనగరమున కరిగిరి.

తదనంతరం బాపవిముక్తులును సుప్రీతులు జానపాలకులును జితేంద్రియులై యాహారనియమంబునను లక్ష్మీనారాయణులను బూర్వోక్త గురువారమునందుఁ బూజించి నమస్కరించి వారిని హృదయపుండరీక మధ్యంబున నిరంతరము స్మరించుచుఁ బుత్రపౌత్రాదులతో సకలసుఖంబుల ననుభవించి యిష్టదేవతానుగ్రహమువలన గాలక్రమమున వైకుంఠలోకము నొందిరి. ఈకథను విన్నవారును బఠించినవారును నిహపరసుఖముల నొంది వర్తింతురు.

నరమేధ మహిమ. - నరరక్షణ మహిమ

శౌనకుండు పుత్రపౌత్రాదాయకంబును, నైహికాముష్మిక సుఖప్రదంబును, హరిమందిరప్రాపకంబును నగు పుణ్యకర్మము బోధింపు మనిన, సూతుండు మఱియు నిట్లనియె. పూర్వకాలంబునఁ గృతత్రేతాద్వాపరయుగంబుల వర్తించు పుణ్యపురుషులు గోమేధ నరమేధంబుల నాచరించి యిహపర లోకంబులఁ జెక్కు సుఖంబుల ననుభవించి హరిమందిరంబు నొందిరి. ఎవరు దమప్రాణవ్యయమును ధనవ్యయమును నాలోచింపక బ్రాహ్మణుని రక్షింతురో, వారు బ్రహ్మాది లోకముల నివసించి సుఖము నొందెదరు. ఈయర్థమందొక పురాతనేతిహాసముం జెప్పెద, సావధానులై వినుండు.

పూర్వకాలంబునఁ బ్రజాపాలన తత్పరుండును, యాగదానశీలుండును, విష్ణుభక్తుండును నగు నొక రాజన్యుండు

సకలసంపదలు గలిగియుఁ బుత్రసంపదలేక మిక్కిలి చింతించి గాలవాశ్రమంబునకుం జని యాతనికి నమస్కరించి తనదుఃఖమును విన్నవించెను. ఆగాలవుం డుచిత సత్కారంబుల గౌరవించి సర్వశాస్త్రకోవిదుండును, సుందరవదనుండును, సత్కులప్రసూతుండగును నగు నరునిఁ బశువుగాఁ జేసి నరమేధయాగం బొనరించిన నది పుత్రదాయకంబును, హరిమందిరప్రాపకంబును, నగు నని యానతిచ్చెను. ఆవృత్తాంతంబు నాలకించి యారాజన్యుండు గాలవోక్త గుణాన్వితుండగు నరుని నాలుగులక్షల సువర్ణనిష్కంబులచేఁ గొనితెమ్మని తనభృత్యుల కానతిచ్చెను. అనంతరం బారాజభటు లనేక గ్రామంబులఁ దిరిగి తిరిగి యనేక పుత్రసంకీర్ణంబును, పరనారీయుతంబును నగు దశపురం బను నొక గ్రామంబున సుశీలయను కన్యకను బరిణయమై మువ్వురు తనయులం బడసి భార్యాపుత్రాదులతో గృహస్థాశ్రమమం దున్నవానిని సత్కీర్తిమంతుండును నిరతాగ్నిహోత్రుండును, గ్రంథపాఠకుండును, విష్ణుపూజారతుండును నగు గృష్ణదేవుండను విప్రునిం గాంచి మా రాజన్యుండు సకలసంపదలు గలిగియుఁ బుత్రసంపదలేమిచేఁ గుందుచు, గాలవమునివరుని ధర్మోపదేశంబువలన నరమేధయాగంబు పుత్రఫలదాయకంబని తెలిసికొని యాక్రతువు నొనరింపఁ దలఁచి ధర్మపత్నితో దీక్షితుండై యున్నవాఁడు. ఆతఁ డాక్రతువరంబున నరపశువును బలివేయుటకు నాలుగులక్షల నిష్కములచేఁ గ్రయము నొనరించి తెండని మా కానతిచ్చెను. గావున నిష్కంబులఁ జేకొని నీ మువ్వురు తనయులలో నొక తనయుని మాకిమ్మని ప్రార్థించిరి.

ఈ మాటలను విని యా మంత్రులు లిగువ్రుగు శాస్త్ర విహ్యాల మాటలనుబట్టి నరమేధయాగంబున బలిగా నీతనియు నిచ్చి మేము ద్రవ్యము నిచ్చెదము. తనయుని యిచ్చిన మేము బ్రతుక జాలమని మిక్కిలి ప్రార్థించిరి. అటుపిమ్మట నా కృష్ణదేవుడను భూసురుండు రాజాజ్ఞ యని నిర్బంధముగాన నాతనయుని విడిచి వృద్ధుండనైన నన్నుం గొనిపొమ్మని ప్రార్థించె. నా రాజభటులా వచనములు నాకర్ణించి క్రోధరక్తాంత నేత్రులై నాలుగు లక్షల సువర్ణములను గ్రహింపుమని యాతని బడవైచి బలాత్కారంబున విప్రపుత్రునిం గైకొని పోవుటకుఁ బ్రయత్నించిరి. అట్టియెడ నా విప్రుండు బద్ధాంజలిపుటుండై జ్యేష్ఠపుత్రుని విడిచి మధ్యముఁడైన పుత్రుని తీసికొని వెళ్ళుఁడని చెప్పుటకు నోరు రాకున్నది యనెను. తదనంతరం బా రాజభటులు కనిష్ఠునిమ్మని యడిగిరి. ఆ మాటలను విని యా విప్రపత్నియగు సుశీల ముద్గరంబుచే శిరంబును గొట్టుకొనుచు [illegible] కదళివలె నేలంగూలి మూర్ఛనొంది నేను కనిష్ఠునియఁ జాలననియెను. అటుపిమ్మట మధ్యముఁడగు "శునశ్శేఫుఁడు" కనిష్ఠుండును దండ్రికి జ్యేష్ఠుండు, జననికి ప్రియుడు "[illegible]" గాన నే నుదాసీనుండనై యీతని కోసముఁ జేయుచు తలిదండ్రులకు నమస్కరించి రాజభటులతో వెడలెను. అప్పుడా జననీ జనకులతిశోకముచే సంతాపమును నొందిరి.

అనంతరం బా రాజభటులా ద్విజసుతునితో బయలుదేరి మృగశాబక సంకులంబును నేదారుణ్య శిష్యగణాన్వితంబును నగు విశ్వామిత్రాశ్రమంబు సొచ్చి విశ్రమించిరి. అప్పు డా విశ్వామిత్రుండు మీ రెచ్చటనుండి యిటువచ్చితిరి.

ఇంటియందే యుండవలసినవాఁడగు. ఈ రాజభటులఁ గారణంబెద్ది యనిన నా రాజభటులు "మా రాజు పుత్రునిం బడయఁగోరి నరమేధయాగంబున దీక్షితుండై నరబలికొఱకు శాస్త్రోక్తవిధానము ననుసరించి యీ విప్రబాలకుని నానాగులక్షణ లక్షణంబులచేఁ గని తెలిసికొని యీనాటిపట్టుఁ గావున నా విప్రబాలకుని గైకొని రాజసమీపంబునకుఁ గొనిపోవుచుంటిమి" మని విశ్వామిత్రమహామునితోఁ జెప్పిరి. విశ్వామిత్రుండా మాటలు విని బాలకుని కొఱకైనను బ్రాహ్మణుని కొఱకైనను బోషించు ప్రభువు కొఱకైన - నవసరమైనచోఁ దన ప్రాణంబులఁ బరిత్యజించువానికి శాశ్వత బ్రహ్మలోకనివాససుఖంబు గలుగునని తన యంతరంగంబున భావించి విప్రసుతుని విడిచి యజ్ఞంబున బలికొఱకై పుష్టుఁడైన నన్నుం గొనిపొమ్ము, ఈ విప్రసుతుండు జన్మించి యేసుఖం బెఱుంగనివాఁడు గావున వీనిం బరిత్యజించుట యుక్తంబు. ఈ బాలకుండు గృహము నుండి బయలుదేఱిన దాదిగా వీనికొఱకని యిప్పటివఱకు తలిదండ్రులు లెక్కువగు రోదనము చేయుచు శోకాశ్రువులచే నంధులైరి. ఈ వృత్తాంతమును దివ్యదృష్టిచేఁ దెలిసికొంటిని. ఈ బాలుని రక్షించి పరలోకంబుఁ బడసెదనని యానతిచ్చెను.

అపు డా రాజభటులు నా వృత్తాంతమును విని రాజాజ్ఞచేత మే మీ విప్రబాలకుని విడిచి మిమ్ముం గొనిపోవఁ జాలమని చెప్ప, యా బాలకునితోఁ బ్రయాణమై వృషభయంబున నాతతో విశ్వామిత్రుండును బంటుల వెంట రాజనగరమునకుఁ బోయి యజ్ఞశాలయందుఁ బ్రవేశించెను. అపు డా రాజు

విశ్వామిత్రుం డనురాగంబున బ్రహ్మర్షిసత్తము మీ రాకచే నా యాగంబు సఫలంబయ్యె. నేను కృతార్థుండనైతి నని నమస్క-రించి యుచితాసనమున నుంచి పూజించెను. ఆ సమయం బున విశ్వామిత్రమునివరుని నరబలి లేకుండగనే సత్క్రతువ రంబు సంపూర్ణఫలప్రదంబాయె. నేను సుపుత్రజననమునకయ్యెడిని పుత్రకామేష్టి నాచరించి క్రతువును సమాప్తి గావించి ధర్మపత్నీ సహితుండనై యవభృథస్నానంబు నొనరించి యజ్ఞశాలను విడచి స్వభవనమునకేగుచుంటిని. గా నా ప్రయత్నము ఫలించెను. నా తపశ్శక్తిచే నేను సమీహితములు పొందితిని. నేను బాలుని గొనిపోయి వాని తలిదండ్రుల కిచ్చెదను. ఈ బాలకు డంటి నుండి బయలుదేఱినది మొదలు పలికినట్లు నాదు శోకాబ్ధిలో మునింగి కుమారుని నిరంతరశోకాగ్రహముచే నేడ్చుచున్నా రైరి. ఈ వృత్తాంతమును నేను దివ్యదృష్టిచే యెఱింగి నీకు విన్నవించితి ననిన, దద్వచనంబు లాకర్ణించి రాజున్యుండు సమ్మతించి సబహుమానంబుగా మీ రీవిప్రబాలకుని గొని పొండని విశ్వామిత్రునితో విన్నవించెను. అటుపిమ్మట క్రతు సమాప్తిం గావించి యారాజన్యుండు ధర్మపత్నీసహితుండై స్వభవనంబునఁ బ్రవేశించి రాజ్యభోగముల ననుభవించు చుండె.

మఱికొన్ని దినంబులకు నారాజభార్య గర్భవతియై పదియవమాసంబున బ్రథమపుత్రుని గాంచెను, నుంచరసమను డను, రాజవంశోద్యోగ్యుండును, సుగుణాఢ్యుం గనియెను. పుత్రోత్సవ సమయంబున గోభూతిల హిరణ్యాది దానంబుఃవిప్రతతికొసంగి క్రమముగా విహితకాలంబున నామకరణా

న్నప్రాశనాది శుభసంస్కారంబుల నాచరించి విశోకుండై యారాజన్యుండు భార్యాపుత్రాదులతో నానందభరిత హృదయుండై యుండెను. అటుపిమ్మట విశ్వామిత్రుం డారాజన్యుని యనుమతి వడసి యాబాలకుని గొనిపోయి దుఃఖపడుచున్న జననీజనకుల నూరార్చి సమాశ్వసింపఁ బంపిచి వారిచే నమస్కృతుండై నిజాశ్రమంబున కరిగె. ఆదంపతు లిరువురు తమ తనూభవుం గని కౌఁగిలించుకొని యింతకాలంబునకు నినుం గాంచి ధన్యులమైతి మని యానందించిరి. పుత్రావలోకన హర్షంబుచేతను విశ్వామిత్ర ప్రసాదముచేతను వారిరువురు నేత్రలాభము నొందిరి.

విశ్వామిత్రుండును విప్రబాలక ప్రాణదానంబుచేతను, చిరకాలానుష్ఠిత తపోనిష్ఠచేతను, తేజోరూపుండై శాశ్వత దివ్యసుఖంబు లనుభవింపుచుండె. ధనమును బ్రాణములను బరిత్యజించియైనను, నిగమంబులు రక్షించు సుజనులు వైష్ణవపదం బధిష్ఠించి శాశ్వతసుఖంబు నొందెదరు. కృత త్రేతా ద్వాపర యుగంబులందు గోమేధ నరమేధంబు లైహికాముష్మిక ఫల దాయకంబు లైనను గలియుగంబున నిషిద్ధంబు లగుటం జేసి, వానిని శిష్టజను లాచరించుటలేదు. కలియుగంబున నిత్య నైమిత్తికాది విహితకర్మంబులను, వాపీ కూప తటాకారామ దేవాలయాది నిర్మాణంబులను జేయు శిష్టజను లాయురారోగ్య సౌభాగ్య భాగ్యంబుల ననుభవించి యీలోకంబున యశస్సంపన్నులై యంతకాలంబున శ్రీహరిమందిరంబు నొంది పునరావృత్తిరహిత శాశ్వతసుఖంబున వర్తింతురు. ఈ యధ్యాయా

ర్థమును విన్నవారును, బఠించువారును, విగతపాపులై యైహి-కాముష్మిక సుఖంబుల నొంది వర్తింతురు.

శ్రీకృష్ణ జన్మాష్టమీ జయంతీ వ్రతముల మాహాత్మ్యము

శ్రీకృష్ణ జన్మాష్టమీ జయంతీ వ్రత మాహాత్మ్యమును శౌనకుండు చెప్పుమనిన సూతుం డిట్లనియె. పూర్వకాలంబున వేలసంఖ్యకల దైత్యవిభులు రాజచిహ్నములచే నిండి జనించి భూమికి భారభూతులై లోకంబుల బాధించుచుండిరి.

అట్టియెడ భూమి యా భారమును వహింపజాలక గోరూపధారిణియై సత్యలోకమున కరిగి కన్నీరుగార్చుచు దన శోకకారణంబంతయుం గొంతవెట్టక యెఱింగించి పెద్దపెట్టున నేడువం దొడంగె. దయామయుండగు నక్కమలభవుం డది యంతయుం జిత్తగించి కరుణతో ధరణి నూరడం బల్కి యింద్రాద్యమరగణ సహితుండై క్షీరసముద్ర తీరమున కేతెంచి భక్తజన పరిపాలన పరాయణుండగు నారాయణుని నుతియించి భూభార క్లేశమును విన్నవించిన నప్పరమాత్ముండంతయు నాకర్ణించి యానారాయణుండు "మేదినిపై యాదవకులమున మీరలందఱు మీయంశముల బుట్టం జనుడు. శేషుండు భూభార హరణార్థము మా కగ్రజుండై జనింపగలడు. యోగమాయ నాయాజ్ఞచే గార్యార్థంబై నిజాంశంబున గోకులమందలి నందు గృహంబున జనించు. నేను దేవకీవసుదేవులకు తనయుండనై జనించి భూభార మణంచెద" నని యాసతిచ్చి యంతర్హితుండయ్యె.

తద్వృత్తాంతం బాకర్ణించి బ్రహ్మేంద్రాదులు స్వనిలయంబున కరిగి యాదవ వంశంబున స్వాంశంబులచే జనించిరి. శ్రీనాథుని యాజ్ఞచే శేషుండు దేవకీదేవి కడుపున నేడవగర్భంబయ్యె. అయ్యవసరంబున విశ్వరూపుండగు హరి దన్ను నమ్మినయాదవులకుఁ గంసునివలన భయంబు గలుగునని యోజించి యోగమాయాదేవి కిట్లనియె. వసుదేవ భార్య రోహిణి యను తరలాక్షి నందగోకులమందు నున్నది. దేవకి కడుపున దీపించు శేషాఖ్యమయిన నాతేజంబును నేర్పుతో నాకర్షించి రోహిణీదేవి కడుపునఁ బెట్టుము. నేను దదనంతరంబ దేవకికి సుతుండనగుదు. అట్టియెడ గోకులమందలి నందగృహమందు నందపత్నియగు యశోదాగర్భంబునఁ బ్రవేశించి నేను జనించిన సమయంబున నీవును జనింపవలయునని యానతిచ్చిన, శ్రీమహావిష్ణు వచనముల నాకర్ణించి మహాప్రసాదంబని యయ్యోగమాయ యియ్యకొని మ్రొక్కి చయ్యన నచటకేగి దేవకీదేవి కడుపులోఁ దేజరిల్లు గర్భంబును మెల్లనఁ దిగిచి రోహిణీదేవికడుపున నిలిపి చనియె. పిమ్మట దేవకికి గర్భస్రావమైనదని పౌరులు వగచుచుఁ జెప్పుకొనిరి. రోహిణీదేవికి యుక్తకాలంబున శేషుండు తనయుండై జనించి బలభద్రుండను నామంబునఁ బ్రఖ్యాతుండై గోకులంబునఁ గ్రీడించుచుండె. అట్టియెడ సర్వజ్ఞుండగు శ్రీమహావిష్ణువు దేవకీగర్భంబునం బ్రవేశించి నవమాసానంతరంబున మేఘములు గర్జించి వర్షించుచుండ రోహిణీ బుధవారయుక్త శ్రావణ కృష్ణపక్షాష్టమీ తిథియందలి నిశీథంబందు వైకుంఠ లోకాధిష్ఠితంబగు దివ్యమంగళవిగ్రహంబుతో దేవకీవసుదేవులకు సాక్షాత్కరించెను.

ఆసమయంబున గోకులమందలి నందగృహమునందు నంద
పత్నియగు యశోదకు యోగమాయ కూఁతురై జనించె.
అప్పు డా దేవకీవసుదేవులు భగవంతునితో నయ్యయో కంసునివలన
దమకుఁగలిగిన విశేషమగు భయమును విన్నవించిరి. సర్వశక్తి
యుక్తుండగు శ్రీహరి తద్వచనముల నాకర్ణించి కంసునివలన
నీకు భయంబున్న యెడల నన్ను నెత్తుకొని గోకులంబునకుం
జని యశోదాశయనతలంబున నుంచి యచట నవతరించిన
యోగమాయా రూపంబగు బాలికం దెచ్చి దేవకీశయనతలం
బున బెట్టుము. ఈరాజభవన ద్వారకవాటార్గళంబులును, శృం
ఖలంబులును, విశీర్ణంబులగును. దుస్తరంబును వేగాశయ
ప్రవాహయుతంబును నగు యమునానది నీకు జానుదఘ్నంబగు
ననిన, వసుదేవుండు దివ్యరూపంబు నుపసంహరించి బాలుండవు
గమ్మని ప్రార్థింప హరి తనరూపంబు నుపసంహరించి బాలుండయ్యె.

అటుపిమ్మట ద్వారకవాటార్గళ శృంఖలంబులు విశీ
ర్ణంబులై గమనార్హంబులయ్యె. యమునాప్రవాహంబు జాను
దఘ్నంబై యొప్పె. అంతట వసుదేవుండు తనచేతులచే
బాలకు నెత్తికొని యప్రవాహమధ్యంబునను నడచుచుండ బాలకుండు తన
చేతులం జారి యమునాప్రవాహంబునం బడి తేలియాడుచున్న
బాలకునిం గని కడుదుఃఖితుండై సర్వేశ్వరుని ప్రార్థింప
నమ్మధుసూదనుండు కరుణామయుండు గావున నవ్వుచు వసు
దేవ కరంబులం జిక్కె. అప్పు డావసుదేవుండా బాలకునిం
గైకొని నందసదనంబునకుం జని యశోదాశయనతలంబునం
బరుండబెట్టి యచటం బుట్టిన యోగమాయారూపంబగు
బాలికం దెచ్చి దేవకీశయనతలంబునం బరుండఁబెట్టి తాను

బూర్వంబునవలె నిబద్ధద్వారములు కవాటమగు కారాగృహంబున శృంఖలాన్వితుండై దేవకీసహితుండై నివసించియుండెను. పిమ్మట గంసుండు దేవకీదేవి ప్రసవించిన వార్తను దూతల వలన విని యాబాలికను బలాత్కారముగాఁ బట్టుకొని పోవుచున్న సమయంబున దేవకీవసుదేవులిరువురు నతిదుఃఖముతో నాక్రోశించుచు బాలిక నిమ్మని పెక్కువిధముల వేడుకొనిరి. వారిప్రార్థన నంగీకరింపక కఠినచిత్తుండై శిలాపరిభాగంబునం బడవైచి చంపుటకు నుద్యమించెను.

అపుడాబాలిక తప్తకాంచన వర్ణాభయు సంపూర్ణ చంద్రబింబాననయు నష్టభుజాన్వితయు నయి దివ్యదేహంబును దాల్చి మింటికి నెగసి యంబరవీధినిం బ్రకాశించుచు "నను జంప నీకు శక్యముగాదు. నినుజంపు పురుషోత్తముండు గోకులమందలి నందగృహమధ్యంబునఁ బెరుగుచు సుఖముగా నివసించి యుండె" నని పల్కి యా మహాదేవి సురసిద్ధ సాధ్య యక్షకిన్నర గంధర్వాదులు చేయు పూజావందనంబులం గైకొని యదృశ్యయయ్యె. పిమ్మటఁ గంసుండు విస్మయావిష్ట చిత్తుండై బద్ధులైన దేవకీవసుదేవులను గారాగృహ విముక్తులంజేసి గృహాభ్యంతరంబునం బ్రవేశించి నిరంతర దూయమానమానసుండగుచు భగినియగు పూతనను బిలిచి నీవు శీఘ్రముగా నందమందిరమునకుఁ జని కపటవేషముచే నందపుత్రుని వధించి రమ్మని యానతిచ్చెను.

ఆ పూతన తద్వచనంబుల నాకర్ణించి మాయచే దివ్య సుందర విగ్రహంబుం ధరియించి, గృహాభ్యంతరముం జొచ్చి

శయనతలంబున మహానిశా నిద్రాముద్రితుండై నిద్రించుచున్న యశోదా నందనుం గని తన స్తనములకు విషము పూసికొని కొంతసేపు ముద్దు లాడి కనికరముగ నటించి విషపూరిత స్తనాగ్రభాగమును శిశుముఖా మందుంచి స్తన్య మీయఁ దొడంగెను. అప్పు డాబాలకుఁ డాకలిచే నుక్కిలి స్తన్యపానాసక్తుఁ గల శిశువువలె నభిముఖుం డై నట్లు నటించి దాని ప్రాణములు నాకర్షించి వధియించెను. అప్పు డాపూతన హరికి విషమిచ్చి చంపుటకుఁ బ్రయత్నించి నను భగవదనుగ్రహమునచే రాక్షసాంగసంయుక్తంబును సౌగంధ ప్రవరశోభితంబును నవరత్నఖచితంబును నగు స్వర్గవిమానం బధిష్ఠించి గోలోకంబునకుం జని సుఖంబున నివసించి యుండె.

అటుపిమ్మటఁ గంసుఁడు పూతనా మరణవృత్తాంతము దెలిసికొని శకటతృణావర్త బకకేశి ధేనుకాసురాది రాక్షసపుంగవుల నాబాలకునిం జంపుటకుఁ బనిచి యాగమును నెపమున నక్రూ రునిచే బలరామకృష్ణులను మధురాపురికిఁ బిలిపించి వారిని సంహరింపఁ జేయుటకుఁ బెక్కువిధములఁ బ్రయత్నించి శక్యం బుగాక శ్రీకృష్ణునిచే నాశనము నొందెను.

అటు పిమ్మట నుగ్రసేనుని బట్టాభిషిక్తునిం జేసి యంత నిక బలరామకృష్ణు లిరువురు నితర భూపాలుర చేతను దేవేం ద్రాద్యమర గణంబుల చేతను గానుకలను గప్పంబుల నిప్పిం చిరి. వాసుదేవుండు మురాసుర నరకాసురాది దైత్యపుంగవుల బరిమార్చి షోడశసహస్ర రాజకన్యాగణముం బొంది సముద్ర మధ్యంబున విశ్వకర్మచే ద్వారకాపురంబును నిర్మింపజేసి సుధర్మయను సభామంటపంబునం బ్రవేశించి యాదవులతో

రాజకీయ వ్యాపారముల నాలోచించుచుఁ జిరకాలము స్వర్లోక భోగముల ననుభవించి బ్రహ్మేంద్ర రుద్రాద్యమరగణంబులు ప్రార్థింప రాధావిరజా ప్రభృత్యనేక స్త్రీజనసహస్ర పరివృతుండై గోలోకంబున కేతెంచి నిత్యానందమయుండై యుండెను.

శ్రావణ కృష్ణపక్షాష్టమి శ్రీకృష్ణజన్మాష్టమి యనఁబడుచున్నది. దినాభాగమందుండు సప్తమీతిథి, నిశీథకాలాష్టమీ యుతంబైన యెడల నాటిదినమే నిరాహార దివసమని భావించి యుపవసించి శ్రీకృష్ణధ్యానపూజా వందనాదుల నొనర్పవలెను. సప్తమీ విద్ధాష్టమియు, సంపూర్ణాష్టమియు నీరెండుతిథులును నిరాహారయోగ్యంబులు. ఈ తిథులకు బుధవార సోమవారములలో నొకవారమును రోహిణీనక్షత్రమును గలిసిన మహామహిమ గలపర్వమగును. వారనక్షత్ర యుక్తంబైన తిథియనేక జన్మార్జిత సుకృత పరిపాకంబుచే నొకప్పుడు సంభవింపఁగలదు. ఇది స్మార్తపక్షము- భాద్రపద కృష్ణపక్షాష్టమీ తిథి నవమీ యుక్తంబైనను రోహిణీనక్షత్రము ప్రధానమని యంగీకరించి రోహిణీ నక్షత్ర యుక్తంబైన యష్టమీ దినమున శ్రీవైష్ణవులు శ్రీకృష్ణజయంతీ వ్రతము నాచరింతురు. పూర్వవిద్ధను నిషేధించి పరవిద్ధ నాచరించుట శ్రీవైష్ణవ మత సమ్మతము.

తొల్లి దిలీపుండను రాజు వసిష్ఠునిఁ బ్రణమిల్లి శ్రీకృష్ణాష్టమీ మాహాత్మ్యమును చెప్పుమనిన వసిష్ఠుం డివ్విధంబునఁ జెప్ప నారంభించెను. పూర్వకాలంబునఁ జిత్రసేనుండను

[illegible]జగము [illegible] సంహారంబును సకలప్రాణి
వధంబును సర్వకాల [illegible] చేయుచు సర్వ
ధర్మవిహీనుండనై యుండెను. [illegible] బలవంతు
లను భృత్యులంగాఁజేసి మృగయాగతుండనై యనేక ప్రాణిజంతు
వులను వధించి వచ్చుచున్న [illegible]
శార్దూలం బొకటి కనుపట్టెను. [illegible] బరుగిడి
పోవుచు నా వ్యాఘ్రమును [illegible] క్రమించి మిక్కిలి
క్షుత్పిపాసాపీడితుండనై సాయంకాల సమయంబున యమునా
తటముం జేరెను. అచ్చట ననేకులగు దంపతు లుపవసించి
యఖిలదేవతలతో శ్రీకృష్ణబలరాములకు గంధపుష్ప ధూప
దీపనైవేద్యములను సమర్పించి ప్రదక్షిణ నమస్కారముల
నాచరించు చుండిరి.

నైవేద్యపదార్థములం గని యీ [illegible] క్షుద్బా
ధను సహింపంజాలక భక్ష్యభోజ్యములను నాకొసంగు డని
ప్రార్థింప, నా స్త్రీపురుషు లందఱు నేఁడు శ్రీకృష్ణజన్మాష్టమీ
దినంబు [illegible]
అట్టి మహాపర్వ మిప్పుడు సంభవించినది [illegible] శ్రీకృ
ష్ణుని బూజించుచున్నాము. ఈ దినమున నన్నంబు దినువారు
రౌరవ కుంభీపాకాది నరకముల నొందుదురు. దేవతలును
పితృదేవతలును వీరిచ్చిన హవ్యకవ్యములను గ్రహింపరు.
శ్రీకృష్ణాష్టమియం దకృతోపవాసులు జన్మవ్యాధి జరావిపత్తి
మరణ దుఃఖపీడితులగుచు మృగపక్షి విడ్వరాహాది యోనుల
యందు జనించెదరు. అసమర్థులగు వారు హవిష్యాన్న భక్ష
ణముం జేసెదరు. ధర్మజ్ఞులై కృతోపవాసులగు వారు సాయం

కాలంబునఁ బరివారసహితముగా శ్రీకృష్ణుని యథావిధిగాఁ
బూజించి పుత్రమిత్రకళత్ర పౌత్రాది సకల సుఖంబుల నీలోకమం
దనుభవించి, రాజహంస యుక్తంబును, పార్షదప్రవర శోభితం
బును, వజ్రవైడూర్య గోమేధిక పుష్యరాగ పద్మరాగా ద్యలం
కృతంబును నగు స్వర్ణవిమానము నధిష్ఠించి శాశ్వత విష్ణు
లోకసుఖము నొందగలరని చెప్పి విరమించిరి.

ఇట్లు ప్రశంసించిన వచనముల నాకర్ణించి యా చిత్రసేనుం
డను రాజు తాను జేసిన పాపములచేఁ బరితపించుచు యమునా
తటంబున శ్రీకృష్ణుని యథావిధిగా గంధపుష్పాదులచేఁ
బూజించి కృతోపవాసుండై యది మొదలుకొని క్రూరకృత్య
ములు మాని పరిశుద్ధచిత్తుండై యనేక సుకృతకర్మముల
నాచరించి రాజహంసయుక్తంబగు దివ్యవిమానము నధిష్ఠించి
వైకుంఠలోకంబున కరిగి శాశ్వతసుఖం బనుభవించుచుండెను.
ఈ యధ్యాయార్థమును విన్నవారును, బఠించువారును నిహ
పర సుఖముల నొందెదరు.

బ్రాహ్మణ మహిమ

శౌనకుండు బ్రాహ్మణ మహిమను దెలియఁజేయు
మనిన సూతుం డిట్లనియె. బ్రాహ్మణుండు సర్వవర్ణములకు
గురువు. సర్వదేవతాస్వరూపుండు. ప్రత్యక్షసిద్ధమైన దేవుండు.
బ్రాహ్మణుని భక్తిశ్రద్ధాపూర్వకముగా హరిబుద్ధిచే నమస్క
రించు సత్పురుషు లాయురారోగ్యైశ్వర్యంబులను, యశస్సును
బొందఁగలరు. బ్రాహ్మణుని జూచి గర్వితుండై నమస్కరింపని
వాఁడు, భగవదాగ్రహ పాత్రుండై యనర్థపరంపరలను బొందును.

కృతాపరాధుఁడైనను బ్రాహ్మణుని ద్వేషించు పాపమతులు శ్రీహరిని ద్వేషించువారగుదురు. బ్రాహ్మణద్వేషము దారుణ నరకమునకు కారణము. బ్రాహ్మణునిఁ దిట్టు సాహసముని ముఖ మును యమదూతలు తప్తలోహములచేఁ గాల్చెదరు. యాచించు బ్రాహ్మణునిఁ జూచి క్రోధముచేఁ గన్నులెఱ్ఱఁజేసి నిందించు పురుషులను యమభటులు నేత్రములందుఁ దప్తసూచ్యగ్ర ములచేఁ బొడిచి బాధింతురు.

క్షుత్పిపాసాపీడితులైన బ్రాహ్మణుల కన్నోదకముల నిచ్చువారలు రాజహంసయుక్తంబును, పార్షదప్రవరశోభితం బును నగు దివ్యవిమానము నధిష్ఠించి వైకుంఠలోకంబున నివసింతురు. ఒక యన్నకణము మాత్రమైనను బ్రాహ్మణహస్తగత మందుఁ బడినయెడల నతుల ధనైశ్వర్యదాయకంబగు. నిత్యాన్న దాతల కింతఫల మున్నదని చతుర్ముఖులకైనను నుడువ శక్యముకాదు. బ్రాహ్మణ పాదప్రక్షాళనోదకమును భక్తితో మస్తకమున ధరించువారు సకలతీర్థస్నానఫలము నొందెదరు. బ్రహ్మాండమందలి తీర్థములన్నియు విప్రపాదములయం దున్నవి. కనుక విప్రపాదోదకంబు పరమపావనమగుటచే సర్వజన సేవ్యంబయ్యెను. ఈయర్థంబునం దొక్క పురాతనేతిహాసంబు గలదు. దానిం జెప్పెద సావధానమతిం జిత్తగింపుము.

భీముం డను నొక శూద్రుం డనేకఘోర పాపంబుల నాచరించుచు నొకప్పుడు పరుల ధనము నపహరింపవలెనని భావించి, యొక బ్రాహ్మణగృహ బహిర్భాగమందుఁ గూర్చుండి యా బ్రాహ్మణునిఁ గని నాప్రాణములు పోవుచున్నవి, మిగుల

క్షుధార్తుఁడనై యుంటిని, కరుణించి శీఘ్రముగా నాకన్నముఁ బెట్టుమనిన నాబ్రాహ్మణుండు తద్వచనము నాకర్ణించి యోరీ నాకు భార్యాపుత్రాదులు లేరు. నేనీగృహమం దొక్కఁడనే నివసించియుంటిని. నాకు భగవంతుఁడే సహాయుండు గాని వేఱొక సహాయుండు లేఁడు. నేను దండులముల నిచ్చెదను. పాకముఁ జేసికొని భుజింపుమనిన, నప్పలుకుల నాలకించి యా భీముఁడను శూద్రుఁడు, నాకును వేఱొకసహాయుండు లేఁడు. అన్నవస్త్రము లిచ్చి పోషించినచో మీగృహమం దుండి మీ రానతిచ్చిన పనులం జేసెదనని పలికి, యతిభక్తికలవానివలె నటించుచుఁ జెప్పినపను లతిశీఘ్రముగాఁ జేసి కపటస్వభావముతో నాబ్రాహ్మణుని పాదముల నతిశుభ్రముగాఁ బ్రక్షాళనముం జేసి యాజలమును మస్తకమందు ధరించి, యాచమనమును జేసి యతి విశ్వాసయుక్తునివలె సంభాషించుచు ధనము నపహరించికొని పోవుటకు యోగ్యమయిన సమయమును బ్రతీక్షించు చుండెను. అట్టియెడ నొకప్పుడు మఱియొక చోరుఁడు నిశీథకాలమున గృహాభ్యంతరముం బ్రవేశించి ధనము నపహరించి కొనిపోవు చుండఁగా బ్రాహ్మణసేవకుండైన భీముఁడను శూద్రుఁడు వాని నడ్డగించి దృఢముగాఁ బట్టుకొనెను. అపు డాచోరుఁడు చేతి నున్న కత్తితో వాని మస్తకమును బగులఁగొట్టి విడల్చుకొని పరుగెత్తెను. ఆదెబ్బచే భీముఁడను శూద్రుఁడు మృతినొంది నేలఁగూలెను.

అపుడు శంఖచక్రగదాధరులైన విష్ణుదూతలు భీముఁడను శూద్రుని దీసికొని వెళ్లుట కుద్యమించుచున్న యమ దూతలను నిరసించి, రాజహంసయుక్తంబైన స్వర్ణవిమానమున

గూర్చుండఁబెట్టి విష్ణులోకమును బ్రవేశింపఁజేసి దివ్యదేహముతో శాశ్వతసుఖము నొందించిరి. శ్రద్ధాభక్తులతో బ్రాహ్మణపాదప్రక్షాళనోదకమును సేవించువారింత ఫలము నొందెదరని చెప్పశక్యము కాదు. ఈ యధ్యాయార్థమును బఠించువారును వినువారును సకలసంపదలచే సుఖవంతులై యుందురు.

ఏకాదశ్యుపవాస మహిమ

శౌనకుండు ఏకాదశీ వ్రతమునకు గృహస్థోపవాసుల కేమి ఫలము కలుగును. అకృతోపవాసుల కేమి దోషము గలుగును, వివరింపు మనిన సూతుం డిట్లనియె. ఏకాదశీవ్రతము వ్రతములలో మిగుల శ్రేష్ఠమైనది. సకలసంపదలచే సుఖప్రదమైనది. అష్టవర్షయం మొదలు ఎనుబది సంవత్సరముల లోపల నుండు నరులు. రోగులు మందసమర్థులు తప్ప నందరు నుపవాసవ్రతము జేయవలయును. ఏకాదశీ దినంబున విష్ణుమందిరము నలంకరించి తులసీ బిల్వనవదూర్వాంకుర పుష్పాదుల చేతను, ధూపదీపాదులచేతను, బూజించి యుపవసించి శ్రీమహావిష్ణువు నారాధించు సుజనులు వైకుంఠలోకము నొందెదరు.

ధర్మశాస్త్రములయం దేకాదశీ వ్రతలోపము రోగదారిద్ర్యాది దుఃఖదాయకం బనియు, రౌరవ కుంభీపాకాది నరకదుఃఖ దాయకంబనియుఁ జెప్పఁబడినది. ఏకాదశ్యుపవాసము నాచరించువారు రాజరాజోత్కృష్టైశ్వర్యవంతులును, పశువిత్త పుత్ర మిత్ర కళత్రాది సుఖవంతులును నగుదురు. వారు మరణకాలమున భగవంతుని స్మరించుచు దేహమును బరిత్యజించి దివ్యవిమానారూఢులై, శాశ్వత వైకుంఠలోక

సుఖము నొందెదరు. హరివాసరమున స్వల్ప ధనదానముచేత
నైనను దాతలకు నక్షయ పుణ్యము సంభవించును. స్త్రీలు
భర్తతో నుపవసించి జాగరణమును జేసినయెడల భర్తతో
విష్ణుమందిరమున నివసింతురు. దశమీ విద్ధైకాదశిని సంపూర్ణై
కాదశినిఁ బరిత్యజించి ద్వాదశీయుతంబగు హరివాసరమున
నుపవసింప వలయును. మహాపాపాత్ములైనను హరి వాసరోప
వాసమువలన సూర్యచంద్రోపరాగ కాలమం దాచరించు
సర్వదానఫలమును గంగాది సర్వతీర్థ స్నానఫలమును
బొందెదరు.

పూర్వకాలమున కాంచన పురమందు వల్లభుఁడను
నొక గొప్ప ధనికుఁడు హేమప్రభ యను భార్యంగూడి వాణి
జ్యమును జేయుచు,సుఖముగా నుండెను. ఆభార్య యెల్లపుడును
బరపురుషులంగూడి విహరించుచు, భర్తను దిరస్కరించి ప్రతి
కూలముగా సంభాషించు చుండెను. అట్టియెడఁ గొంతకాల
మైన తరువాత నావర్తకుఁ డీభార్య దుశ్చేష్టలను బరికించి
క్రోధకలుషిత చిత్తుఁడై దృఢముగాఁ బట్టుకొని గట్టిగాఁ గొట్టి
పెట్టెను. ఆమె బిగ్గరగా నఱచి దుఃఖించుచు నెవరికిం దెలియ
కుండఁగ నంధకార బంధురంబగు శూన్యగృహంబున నన్నోదక
ములను బరిత్యజించి శయనించి యుండెను. ఆదినము పరివర్త
నైకాదశి లభించినది.(పరివర్తనైకాదశి భాద్రపద శుద్ధఏకాదశి)
మఱునాఁడు శ్రవణాన్వితంబగు ద్వాదశిగావున వామన
జయంతి లభించెను.

ఈ రెండు దినముల యందును గోపముచే నన్నోదకములను బరిత్యజించి నందున నావస్థితుని భార్యకు నప్రయత్నముగా నుపవాసద్వయము సిద్ధించినది. ఆమె మఱునాఁడు రాత్రి మృతినొందెను. అపుడు యమభటులు పాశముద్గరపాణులై యమలోకమునకుఁ దీసికొని పోవుట కుద్యమింప శంఖచక్రగదాధరులైన విష్ణుదూత లేతెంచి, వారు బలవంతులగుటచే యమదూతలను నిరాకరించి, యామెను దివ్యదేహముతో దివ్యరథమందుఁ గూర్చుండఁబెట్టి విష్ణుసదనమునకు నంపించిరి. బుద్ధిపూర్వకముగా శ్రద్ధాభక్తులతో నుపవసించువారు విశేషమగుఫలము నొందెదరని చెప్పనేల. హరివాసరమునఁ బురాణశ్రవణ పఠనాదులఁ జేయువారు ప్రత్యక్షరమునకును గపిలగోదాన ఫలము నొందఁగలరు.

దేవీ నవరాత్ర మాహాత్మ్యము

శౌనకుండు సకల పాపక్షయకరంబును శ్రీవిష్ణుకృపాకరంబును నగు సుకృతకర్మమును బోధింపు మనిన సూతుఁడిట్లనియె. ఫాల్గుణమాసమందు లక్ష్మీనారాయణులను గాని, పార్వతీపరమేశ్వరులను గాని, రోహిణీచంద్రులను గాని, పూజించువారును, పంచామృతముచేతను, గంధపుష్ప ధూపదీపాదులచేతను, భగవంతుని బూజించువారును, విగతపాపులై విష్ణుమందిరము నొందఁగలరు. ద్విజులు వేదమంత్రములచేతను, బ్రాహ్మణేతరులు పురాణశ్లోకములచేతను, భగవంతుని బూజింపవలయును. వేదశాస్త్రాధ్యయనరహితుఁడగు విప్రుఁడు, దారునిర్మిత గజంబువలెను, చిత్రవర్ణ నిర్మిత మృగంబువలెను, వ్యర్థజన్ముఁడు

గలవాఁడు. విద్యావిహీనుండగు మూఢుఁడు దానమున కన ర్హుండు. ఆశ్వయుజ శుక్లపక్షమందలి నవరాత్ర తిథులయందును, సకలపూర్ణిమాతిథులయందును దుర్గాదేవినిఁబూజించువారును, లక్ష్మీనారాయణుల నర్చించువారును, విష్ణుమందిరము నొందఁ గలరు. ఈయర్థమందొక యితిహాసమునుఁ జెప్పుచున్నాను.

కరవీర మను పురమున నిర్దయుఁడును, సకలప్రాణి హింసకుఁడును, మహాపాపాత్ముఁడును, నతిభయంకరుఁడును నగు శూద్రుఁ డొకఁడు నివసించి యుండెను. వాఁడెల్లప్పుడు పరస్త్రీ పరధనాప హారముచేతనే జీవించుచు యౌవనమంత యును గడపెను. నొకఁ డొకప్పుడు యచటఁ బూజించుచున్న స్త్రీపురుషులం గని వారలను 'నీ పూజావిధానమెద్ది ? దీనివలనఁ గలుగు ఫలంబెట్టిది' యని యడిగెను. వారు "ఆశ్వయుజ శుక్ల పక్షమున నవరాత్రములందును, బూర్ణిమా తిథియందును విష్ణుమందిర సమీపమున లక్ష్మీనారాయణులను దుర్గాలయ సమీపమున దుర్గాపరదేవతను, గంధ పుష్ప ధూపదీపాదుల చేతను, ఘృతశర్కరామిశ్రిత లాజలచేతను, దధ్యన్న క్షీరాన్నా దులచేతను, సూపాపూప శాకశాల్యన్నాది మహానివేదనల చేతను, తాంబూల నీరాజనాదులచేతను నారాధించువారు సకలసుఖముల నొంది విష్ణుమందిరమున నివసింతు"రని చెప్పిరి.

ఈశూద్రుఁడు తద్వచనముల నాకర్ణించి పూజోపకరణ ములను సంపాదించి దేవీనవరాత్ర ములందును, నాశ్వయుజ శుక్లపూర్ణిమ యందును నతి శ్రద్ధాభక్తులతో వేర్వేఱుగా లక్ష్మీనారాయణులను, దుర్గాపరదేవతను బూజించి విగత

పాపుల్ని సుజీకొన్ని దినములకు మృతినొందెను. అటుపిమ్మట సిసింహాసని యమభటులు యమలోకమునకుఁ దీసికొని వెళ్లుటకు సిద్ధమగుచుండ శంఖచక్ర గదాధరులును, పీతాంబరధరులును నగు విష్ణుదూతలేతెంచి వారిని నిరాకరించి, రాజహంస యుక్తంబును, నవరత్న ఖచితంబును, పార్షద ప్రవరశోభితంబును నగు దివ్యవిమానమందా విప్రదేహములఁ గూర్చుండ నియమించి విష్ణుమందిరమున కొందించిరి. ఈ ప్రకార మెల్ల జనులు నాశ్వయుజ శుక్లమందలి నవరాత్రములందును, పూర్ణిమా తిథియందును లక్ష్మీనారాయణులను గాని దుర్గాపరదేవతను గాని పూజించి పశువిత్త పుత్రమిత్ర కళత్రాది సుఖముల ననుభవించి పునరావృత్తి రహితంబగు ముక్తిం బడయఁగలరు.

విష్ణు పాదోదక మాహాత్మ్యము

శౌనకుఁడు విష్ణుపాదోదక మాహాత్మ్యమును సమగ్రముగాఁ జెప్పు మనిన సూతుం డిట్లనియె. తులసీ పత్ర సంయుక్త మయిన విష్ణుపాదోదకమును స్వల్పబిందుమాత్రము నైన మస్తకమందు శ్రద్ధాభక్తులతో ధరించి పానముఁ జేయు పురుషులు గంగాది సర్వతీర్థ స్నానఫలము నొందఁగలరు. విష్ణుపాదోదక స్పర్శమువలన సర్వజనులు విగతపాపులయి యీలోకమున సమస్త సుఖముల ననుభవించి హరిమందిరము నొందెదరు. ఎల్లపుడు భక్తితో విష్ణుపాదోదకమును పానముఁ జేయు పురుషులు, కన్యా గో భూదాన ఫలంబును జ్యోతిష్టో మాప్తోర్యామ పౌండరీక వాజపేయాది మహాక్రతువుల జేసిన ఫలంబును బొంది శుద్ధచిత్తులై శాశ్వత హరిమందిర నివాస

సుఖము ననుభవింతురు. ఈ యర్థమం దొక్క పురాతనేతి హాసమును జెప్పెదను వినుము.

తొల్లి త్రేతాయుగంబున సుదర్శనుఁడను విప్రుఁడు కలఁడు. అతఁ డెల్లపుడును వేదశాస్త్రములను దద్విహిత కర్మములను నిందించుచు నుదరం భరియై చిరకాలము జీవించి మరణము నొందెను. అపుడు యమదూతలు పాశములచే సుదర్శనుని బంధించి యమలోకమునకుఁ దీసికొని వెళ్లిరి. యమధర్మరాజు వానిం గని చిత్రగుప్తుని బిలిచి వీఁడు మహా పాపివలెఁ గనఁబడుచున్నాఁడు. వీని పుణ్యాపుణ్యములను విమర్శించి చెప్పుమనినఁ, జిత్రగుప్తుం డిట్లనియె. వీఁడు మహా పాపాత్ముఁడు. హరివాసరమందును బంచపర్వ తిథులయందును విధినిషేధములు లేక సంచరించుచు భుజించు వాఁడు. కృష్ణపక్ష మందలి యష్టమియు, చతుర్దశియుఁ, బూర్ణిమయు, దర్శయు, సంక్రాంతియుఁ బంచపర్వము లనఁబడును. ఈతిథులయం దేక వారాశనాధశ్శయన బ్రహ్మచర్యాది నియమాన్వితులగువారలు స్వర్గాది లోకసుఖము నొందెదరు.

ఈనరాధముఁ డణుమాత్రమైన పుణ్యకర్మమును జేయని వాఁడు గావున దారుణ నరకము ననుభవించి, గ్రామసూకరాది యోనులజనింప వలయును. ఈప్రకారము భటుల కాజ్ఞాపింపు మని పలికి విరమించెను. అపుడు యమాజ్ఞచే యమకింకరులు ఘోరనరకమునఁ బడవేసిరి. ఆనరక దుఃఖమును జిరకాల మనుభవించి గ్రామసూకరమై జనించి మృతినొందెను. పిమ్మట గాకమై జనించి బ్రాహ్మణ గృహాంగణములం దిరుగు చుండెను.

ఘట్టమున నొక బ్రాహ్మణునకు జీవనాధారమును గావించి తులసీ
వృక్షమూలమును నుంచుటకై యొకటి తామ్రపాత్రయం దుం
చి విష్ణుపాదోదకము సేకొని సుపాలోకించి స్నానముఁజేసెను.
ఆదినమునఁ గిరాతుఁ డొకఁ డాకాకమును దీక్ష్ణ సాయకముచేఁ
గొట్టిచంపెను. అది వెంటనే మృతినొందిరాజహంస యుక్తంబగు
దివ్యవిమానము నధిష్ఠించి హరిమందిరము నొందెను.

ఈ ప్రకారము విష్ణుపాదోదక మాహాత్మ్యముం జెప్పి
తిని. ఈ యధ్యాయార్థమును విన్నవారు పఠించువారలును
యుత్తమ లోక సుఖము నొందఁగలరు.

అగమ్యాగమన ప్రాయశ్చిత్తము

శౌనకుండు అగమ్యాగమన ప్రాయశ్చిత్తము నాకు సెలవిం
పుమనిన సూతుం డిట్లనియె. బ్రాహ్మణుఁడు చండాల స్త్రీగమ
నముఁ జేసినయెడల శిఖాసహితముగా వపనము గావించి
యొక గోమిథునమును సువర్ణదక్షిణతోఁ దానమిచ్చి యొక
ప్రాజాపత్య వ్రతము నాచరింపవలెను. ఇతర స్త్రీ
లగమ్యాగమనముఁ జేసినయెడల, రెండు గోమిథునములను
సదక్షిణంబుగా నిచ్చి ప్రాజాపత్యవ్రతము నాచరింపవలెను.
మాతృభగినీ, మాతులానీ, గురుపత్నీ, భ్రాతృపత్నీ సంగ
మముఁ జేయువారు మూఁడుప్రాజాపత్య కృచ్ఛ్రములను మూఁడు
చాంద్రాయణ వ్రతములను యథావిధిగా నాచరించి మూఁడు
గోమిథునములను సదక్షిణంబుగా నిచ్చి ప్రజ్వలించు నగ్ని
యందుఁ బడి తజ్జ్వాలామాలికచే దగ్ధదేహులయి పరిశుద్ధు
లగుదురు. కామమోహితులై బ్రాహ్మణస్త్రీ గమనమును,

శూద్రస్త్రీగమనమును వైశ్యస్త్రీ గమనమును జేయు పాపాత్ములు ప్రాజాపత్య కృచ్ఛ్రమును, చాంద్రాయణ వ్రతమును యథావిధిగా నాచరించి సదక్షిణంబుగా గోమిథునంబు నిచ్చి పంచగవ్య ప్రాశనముం జేసిన పరిశుద్ధు లగుదురు. స్త్రీలకుఁ బర పురుష గమనమును పురుషులకుఁ బరస్త్రీగమనమును సంభవించినప్పుడు వారిరువురు వేర్వేఱుగా చాంద్రాయణవ్రతము నాచరించి సువర్ణదక్షిణతో రెండుగోవులను బ్రాహ్మణునికి దానమిచ్చి పంచగవ్య ప్రాశనముం జేసిన శుద్ధులగుదురు. జారునిచే గర్భవతులయిన స్త్రీలను, భర్తృకులమును బంధుకులమును విడిచి వెడలిపోయిన స్త్రీలను బరిత్యజింపవలెను. ఆస్త్రీలను స్వీకరించుట నిషిద్ధము. బ్రాహ్మణస్త్రీని బొందు పరపురుషుఁడు గో తిల హిరణ్య దానములం జేసి పంచగవ్య ప్రాశనముం జేసినయెడల శుద్ధి నొందఁగలఁడు. అగ్నిసంపర్కముచే నాజ్యము ద్రవించినటుల స్త్రీసమీపమునఁ బురుషాంతరంగము ద్రవించి కలుషమగును. విజనప్రదేశమున జననీ భగినీ దుహితృ సమీపమునఁ గూడ నివసించి యుండఁగూడదు. ఇంద్రియ గ్రామము బలవత్తరమగుటచే విద్వాంసునైన నాకర్షించి యధఃపతనము నొందించును. కావున విజనప్రదేశమందు స్త్రీ పరిసరమును బరిత్యజింపవలెను.

సకల దురితములకు ప్రాయశ్చిత్తము

నిషిద్ధాపవిత్రద్రవ్యవస్తు స్పర్శముకల పురుషులు మహానదీస్నాన మాచరించి పంచగవ్యప్రాశనముఁ జేసిన యెడలఁ బరిశుద్ధు లగుదురు. అజ్ఞానముచే మద్యమాంసాశన

మొనరించినయెడల ద్విజులు ప్రాజాపత్య చాంద్రాయణ వ్రతముల నాచరించి మహానదీస్నానముఁ గావించి పంచగవ్య ప్రాశనముఁ జేసిన పవిత్రు లగుదురు. శూద్రాన్న సూతకాన్న గణాకాన్న గణికాన్నాది నిషిద్ధాన్న భక్షకులు రెండుప్రాజాపత్య వ్రతములును, రెండుచాంద్రాయణ వ్రతములును యథావిధిగా నాచరించి వపనముం జేసికొని మహానదీస్నాతులై, పంచగవ్య ప్రాశనము జేయవలెను. పిమ్మటఁ దమశక్తికొలఁది బ్రాహ్మణుల కన్నదానముఁ గావించిన పరిశుద్ధులగుదురు.

మృతాశౌచముగల వారియన్నమును భుజించినద్విజులు పంచగవ్య ప్రాశనముఁ జేసి సహస్రగాయత్రీ మంత్రజపము నాచరించి పూతులగుదురు. ఉల్లి మొదలగు నిషిద్ధవస్తువుల భక్షించినవారు తఱుచుగా పంచగవ్య ప్రాశనముచేతను, మహానదీస్నానముచేతను శుద్ధిం జెందెదరు. మూషిక నకుల మార్జాలాది సంస్పృష్టాన్నాది భోగ్యవస్తువులు తిలమిశ్రిత దర్భోదక ప్రోక్షణముచేఁ బరిశుద్ధంబు లగుచున్నవి. మద్యమాంసంబుల ననుభవించుచు నిరంతర క్రూరకర్మముల నాచరించు శూద్రులు వృషలోత్తము లనంబరఁగుదురు.

ప్రాజాపత్య కృచ్ఛ్ర సాంతపన కృచ్ఛ్రాతికృచ్ఛ్ర తప్త కృచ్ఛ్ర చాంద్రాయణ వ్రతంబులు సర్వపాప హరంబులని మహామునులచేఁ గృత త్రేతా ద్వాపర యుగంబులందు విధింపఁ బడినవి. మూడుదినములు ప్రాతఃకాలంబునఁ బండ్రెండు కుక్కుట మయూరాండ సమ్మితంబులైన యన్నకబళములను సేవించి,

మూఁడుదినములు సాయంకాలమునఁ బదునైదు తత్పరిమితంబు లైన యన్నకబళములను సేవించి, మూఁడుదినము లయాచితం బుగాఁ బదునాఱు నన్నకబళములను భక్షించి, మూఁడుదినము లుపవసించి యుండవలయును. ఇది ప్రాజాపత్య కృచ్ఛ్రము.

గోమూత్ర గోమయ గోక్షీర దధి ఘృతంబులను, కుశో దకముతోఁ గలిపి రెండుదినములు క్రమముగా భక్షింప వలెను. ఒకదినమున నుపవాసము చేయవలెను. ఇది సాంతపన కృచ్ఛ్రము. మూఁడుదినములు ప్రాతఃకాలమునను, మూఁడు దినములు సాయంకాలమునను, మూఁడుదినము లయాచితంబు గను నేకైక కబళప్రాశనముఁ జేసి మూఁడుదినము లుపవాసముఁ జేయవలెను. ఇది యతికృచ్ఛ్రము. మూఁడుదినంబు లుష్ణజలం బును, మూఁడుదినంబు లుష్ణఘృతంబును, మూఁడుదినంబు లుష్ణ క్షీరంబునుఁ బానముఁజేసి మూఁడుదినములు వాయుభక్షకుఁడై యుండవలెను. ఇది తప్తకృచ్ఛ్రము. శుక్లపక్షమునఁ బాడ్యమి మొదలుకొని పూర్ణిమ వఱకు నొక్కొక యన్నకబళమును వృద్ధిఁగావించి కృష్ణపక్షమునఁ బాడ్యమి మొదలుకొని యొక్కొక యన్నకబళమును హ్రాసముఁజేయఁగా దర్శయం దుపవాసము సంభవించును. ఇది చాంద్రాయణ వ్రతము.

కలియుగమున సర్వజను లన్నగతప్రాణు లగుటచే నశ క్తులు గావున నమకచమక పురుషసూక్త విష్ణుసహస్రనామ పారాయణంబును, మహానదీస్నానంబును, గోభూతిల హిరణ్యాది దశదానంబులను, శివకేశవాది పూజాధ్యాస వందన నామకీర్త నంబును, నిత్యనైమిత్తికాది సత్కర్మంబును, కృచ్ఛ్ర చాంద్రా యణాదులకుఁ బ్రతినిధులనుగా వ్యాసపసిష్ఠపరాశరాది మహా

ష్ఠులు విధించిరి. ఈప్రాణినిష్ఠుల నాచరించిన వారు విగతపాపులయి మోక్షము నొందగలరు.

కార్తికమాస ప్రాతఃకాల స్నాన పూజాదులమహిమ

శౌనకుండు ఈ కలికాలంబున సకలజనులు కూపస్థిత మండూకమువలె ఘోరసంసార సాగరంబునం బడి కడుదుఃఖముల ననుభవించుచున్నారు. ఈ దుఃఖములను నివర్తింపం జేయు సత్కర్మములను బోధింపు మనిన సూతుం డిట్లనియె. కార్తిక మాసమందుం బ్రాతఃకాలంబున స్నానమాచరించి బ్రహ్మేంద్ర రుద్ర మరుద్గణంబుల నంగదేవతలనుగా భావించి రాధామాధవులను గంధపుష్ప ధూపదీపాది షోడశోపచారములచేం బూజించు, పుణ్యపురుషులు విగతపాపులయి శాశ్వత గోలోక నివాససుఖము నొందంగలరు. ఈయర్థంబునం దొక్క పురాతనేతి హాసంబు గలదు. దానిం జెప్పెద సావధానమతితో నాకర్ణింపుండు.

పూర్వకాలంబునం ద్రేతాయుగమందు శంకరుండను శూద్రుం డొకండు సౌరాష్ట్రదేశంబున నివసించియుండెను. వాని భార్య నీచకుల జాతిని యగుటచేం బ్రతిదినము భర్తతోం గలహించి, భర్తకు నుచ్ఛిష్టాన్నమును బెట్టుచు మద్యమాంసములను నిష్కటముగా సేవించి, పరపురుషులతోం గ్రీడించుచుండెను. అటుపిమ్మట నొకప్పుడు పరపురుషునితో నన్యనగర ప్రవేశమును సంకల్పించి యాపరపురుషుని సంకేతస్థలమున నుండ నియమించి రాత్రి శయనతలంబున నిద్రించుచున్న

భర్తను దీవ్రఖడ్గముచేఁ గంఠమును దునిమి, పంచత్వము నొందించెను. అటుపిమ్మట నాశూద్రస్త్రీ సంకేతస్థలమున కరిగెను. అచట శార్దూలముచే భక్షితుండై మృతినొంది పడి యున్న జారపురుషు నవలోకించి మిగుల రోదనముఁ జేయుచు గడుదుఃఖముచే మూర్ఛనొంది నేలఁగూలెను.

కొంతసేపటికిఁ దెలివొంది మరలఁ బతికళేబర సమీపమున కేతెంచి పాదములపైఁబడి "భర్తను జంపితిని. జారపురుషుఁడు వ్యాఘ్రముచే భక్షితుండయ్యె. నేనేమి చేయుదును. ఎక్కడికిఁ బోదును. దైవముచే వంచింపఁ బడితి"నని విలపించెను. అనంతర మావృషలస్త్రీ భర్తకు దహనకృత్యమును గావించి కామభోగంబుల విరక్తిం జెంది యెక్కడక్కడ దిరుగుచు దైవవశంబున నర్మదా నదీతీరమందుండు నొక పురమునం బ్రవేశించి, యందు కార్తికమాసంబున నర్మదానదీప్రాతస్స్నాన మాచరించి, రాధామాధవులను గంధపుష్ప ధూప దీపాదులచే బూజించు చున్న కృష్ణభక్తులగు పురుషులను, పతివ్రతలైన యనేక పుణ్యాంగనలను జూచి "మీరే దేవతను బూజించు చున్నారు. ఈ పూజవలనఁ గలుగు ఫలం బెట్టిది"యని యడిగెను. అపుడాపుణ్యాంగన "కార్తికమాసంబున నీమహానది యందుఁ బ్రాతస్స్నాన మాచరించి, రాధామాధవులఁ బూజించు చున్నాము. ఇట్లు పూజించు విష్ణుభక్తులు పాపవిముక్తులై యిహమున సకలసుఖముల నొంది శాశ్వతముగా గోలోకమున నివసింతు"రని చెప్పిరి. అపు డాశూద్రస్త్రీ తద్వచనముల నాకర్ణించి కార్తికమాస ప్రాతఃకాలంబున నర్మదానదీస్నాన మాచరించి యతిశ్రద్ధాభక్తులతో రాధామాధవులను గంధపుష్ప

ఘోరదీక్షలచే శుష్కించి మిగుల నియమముతో మాస మంతయును గడపెను.

అటుపిమ్మట మరికొన్ని దినముల కా స్త్రీ కాల ధర్మము నొందెను. తరువాత యమభటులు పాశముద్గర పాణులై యా స్త్రీ సమీపమున కేతెంచి, పాశములచే నా స్త్రీని బంధించి యమలోకమునకుఁ దీసికొని పోవుటకు నుద్యమింప శంఖచక్ర గదాధరులైన విష్ణుదూత లతిశీఘ్రముగా సమీపించి తత్పాశములను ఛేదించి, రాజహంసయుక్తంబయిన దివ్య విమానంబున నా స్త్రీని దివ్యదేహముతోఁ గూర్చుండఁ బెట్టి, గోలోకమునకుఁ దీసికొనిపోయి శాశ్వత సుఖము నొసంగిరి. ఈ యధ్యాయార్థమును వినువారును, పఠించువారును, విగత పాపులయి దేవలోకము నొందఁగలరు.

కార్తికమాస నియమములు

శౌనకుఁడు కార్తీక మాసనియమమును దెలుపుమనిన సూతుం డిట్లనియె. కార్తీక మాసమున బ్రాహ్మముహూర్త మందు లేచి రాధామాధవులను హృదయమునందుంచుకొని స్మరింప వలెను. అటుపిమ్మట రౌద్రముహూర్తమున దంతధావనాది ప్రాతఃకాల కృత్యములను గావించి, కార్తీకదామోదర! యీ మాసమంతయు ప్రాతస్స్నానము నాచరించుచున్నాను. ప్రాతః స్నాన నియమములను [illegible], నిర్విఘ్నముగా జరుపుమని ప్రార్థించి యీ సంకల్పమును చేయవలెను. సూర్యోదయమునకు నాలుగుగడియలలో మొదటి రెండు గడియలు బ్రాహ్మముహూర్తమనియుఁ, దరువాత రెండు

గడియలు రౌద్రముహూర్తమనియుఁ జెప్పబడెను. ఇట్లు తెలిసికొని కార్తికమాస కృత్యముల నాచరింప వలయును.

ఈకార్తిక మాసమునఁ బురాణశ్రవణమును ముఖ్యముగాఁ జేయవలెను. కపిత్థ వార్తాక కూష్మాండ నారికేళములను, ఉల్లి ముల్లంగి మునగలను, సొరకాయను బరిత్యజింపవలెను. గృహస్థులు కాంస్యపాత్ర భోజనము చేయరాదు. ఈవ్రతాంతమునఁ గపిత్థ వార్తాకాదులను బ్రాహ్మణులకు దానముఁజేసి తా ననుభవింపవలెను. ఆదిత్యవారమున ధాత్రీఫలమును బరిత్యజింపవలెను. ప్రతిదినమున రాత్రికాలమందుఁగూడ నుసిరికభక్షణమును బరిత్యజింపవలెను. ఏకాదశీ ద్వాదశీ పూర్ణిమా దివసంబుల విశేషముగా శివకేశవాదులను బూజింపవలెను. ఏకాదశీ పూర్ణిమలయందు నుపవసించి జాగరణముఁ జేయువారు శివకేశవాది లోకముల నొందెదరు. కార్తిక వ్రతినిఁ జూచి యమకింకరులు భీతిచేఁ బలాయితు లగుదురు. జ్యోతిష్టోమాది క్రతువుల నాచరించు పుణ్యాత్ము లింద్రాది లోక సుఖ మనుభవించి పుణ్యక్షయమయిన పిమ్మట మర్త్య లోకమున జనింతురు. శివకేశవాదుల నర్చించు కార్తికవ్రతులు పునరావృత్తి రహితమయిన ముక్తిం జెందెదరు. యథోక్త కార్తికవ్రతుల పుణ్యంబు చతుర్ముఖ బ్రహ్మకైనఁ జెప్పుటకు శక్యముకాదు. ఈమాసాంతమున బ్రాహ్మణులకును, సువాసినులకు, యథాశక్తిగా నన్నవస్త్ర దానములను సదక్షిణ తాంబూలదానమును జేసి తాను భుజింపవలెను.

ఇట్లు నియమపూర్వకం బయినవారు శత్రు వ్యాధి జరా విపత్తి మరణవిహీనుండయి పునరావృత్తిరహితం బగు శాశ్వత పదమును

నొందఁగలరు. ఈ యధ్యాయార్థమును విన్నవారును బఠించు వారును విగతపాపులయి యిహపర సుఖముల నొందెదరు.

తులసీ మాహాత్మ్యము

శౌనకుండు తులసీమాహాత్మ్యమును జెప్పుమనిన నతనికి సూతుండిట్లనియె. ఎవరి గృహాంగణమునఁ దులసీవనముండునో, వారిగృహము సర్వతీర్థాస్పద మగుటచే నాగృహసమీపమునకు యమకింకరులు రాఁజాలరు. తులసీ కాననమును బెంచు పుణ్యపురుషులు యమునిగృహమునకుఁ బోరు. యమునిచే విధింపఁబడు నరకముల ననుభవింపరు. తులసీ వనారోపణ పాలన దర్శనంబులు సర్వపాప హరంబులు. కోమలములయిన తులసీదళములచే శ్రీమన్నారాయణుని బూజించువారు వైకుంఠ లోకమున నివసించెదరు.

గంగాది సర్వతీర్థములును బ్రహ్మవిష్ణ్వింద్ర రుద్రాది సమస్తదేవతలును, దులసీదళమున నివసించి యుందురు. కాఁబట్టి యొక తులసీదళముచేఁ బూజించుట లక్షపుష్పకృతమగు పూజకంటె నెక్కుడయినది. మఱి కాలమునందు తులసీ పత్రధారణంబును, దులసీమాలికా ధారణంబును మనుజుల గాత్ర శుద్ధిని గలుగఁజేసి హరిమందిర ప్రాపకంబు లగుచున్నవి. తులసీమాలికను ధరించి శ్రీకృష్ణుని బూజించువారు ప్రతి పుష్పమందును గోసహస్ర దానఫలము నొందఁగలరు. తులసీ కాష్ఠ చందన ధారణంబును, ధాత్రీపత్ర ఫలములచేతఁ బూజనంబును, నధికపుణ్య ఫలప్రదంబు లగుచున్నది. తులసీ వన చ్ఛాయలందును ధాత్రీ వృక్షచ్ఛాయలందును, బిండదానముఁ

జేసిన పితరులు ముక్తిం జెందెదరు. తులసీకాష్ఠమాలను జూచి యమకింకరులు పలాయితులగుదురు. ధాత్రీ పత్ర ఫలములచే నొకయావృత్తి శ్రీహరిని బూజించిన ననేక జన్మార్జిత పాపవిముక్తులై విష్ణుమందిరము నొందుచున్నారు.

గంగాది తీర్థములు మునీశ్వరులు దేవేంద్రాది దేవతలు ధాత్రీపత్రము నాశ్రయించి యుందురు. కాబట్టి కార్తికశుద్ధ ద్వాదశియందు ధాత్రీసహిత తులసీపూజనము సకల దురిత క్షయంబగు. విష్ణుభక్తులయిన సత్పురుషులు తత్పూజన మాచరించి మోక్షము నొందెదరు. కార్తిక మాస నియమము కలవానికి సకలక్రతు ఫలం బనాయాసముగా సిద్ధించును. తులసీ మాలజలమును భక్తితో మస్తకమున ధరించినయెడల సకల పాపవిముక్తు లయ్యెదరు. తులసీవ్రత గళిత జలబిందువులను శిరమున ధరించువారు సకల పాపవిముక్తులయి విష్ణు మందిరమున నివసింతురు. ఈయర్థమం దొక్క పురాతనేతిహాసము గలదు. దానిని జెప్పుచున్నాను వినుండు.

మహారాజా! యొకండనేక సత్కర్మముల నాచరించి కొంత కాలము గడచిన పిదప, నొక సుందరియైన పరాంగనం గూడి రాత్రిం దివము స్వేచ్ఛగా విహరించుచు, ధర్మాధర్మవిచారము లేక యనేక దుష్కృత కర్మముల నాచరించి, వార్ధకమునం బంచత్వము నొందెను. అంత యమకింకరులు పాశములచే బంధించి యమలోకమునకుం దీసికొనిపోయి, యమాజ్ఞచే నానావిధ నరక దుఃఖముల ననుభవింపం జేసి, మర్త్యలోకమున శునకయోనియందు జనింపం జేసిరి. వారాణసియం దొకప్డు

[illegible] మహాతేజస్వియు, [illegible] సమానతేజస్వియు నగు బ్రాహ్మణుడు గంగానదీస్నానము నాచరించి యాగంగానదీ జలమును [illegible] తులసీమృత్తికను [illegible], యాజలమును మస్తకమందు మజ్జనము గావించుకొని, యాతులసీ మూలమృత్తిక నూర్ధ్వపుండ్రముగా ధరించి స్వగృహమునకుఁ జనెను.

తదనంతరం బాతులసీ మూలమందలి గంగాజలము నాశునకము [illegible] పానముచేసి [illegible] దిరుగుచు నొక వ్యాధ గృహమునఁ [illegible], [illegible] భాండమందలి యన్నమును దిని, యాపాత్ర భాండమును బగులఁగొట్టెను. అపుడా వ్యాధుఁ డాశునకము నవలోకించి యతిక్రోధముచే [illegible], దానిశిరమును [illegible] [illegible] [illegible]. [illegible] పాశముద్గర పాణులైన యమకింకరులు [illegible] [illegible] పాశములచే బంధించి యమలోకమునకుఁ దీసికొనిపోవుటకు నుద్యమింప దక్షిణామే విష్ణుదూత లేతెంచి, [illegible] ఛేదించి దివ్య దేహములో [illegible] గూర్చుండఁబెట్టి తీసికొని వచ్చుచుండిరి.

యమభటు లావృత్తాంతము నవలోకించి "ఓ విష్ణు దూతలారా! [illegible]లారా! మీ రేపుణ్యకర్మము చేసెనని వీనిని వైకుంఠలోకమునకు దీసికొని పోవుచున్నా" రని విష్ణుదూతల నడిగిరి. అపుడు వారు "పూర్వకాలమున నొక భూపాలుఁ డనేక సుకృతకర్మముల నాచరించి, కొంతకాల మైనతరువాత మిగుల సుందరియైన వరాంగనంగూడి [illegible]

దివము స్వేచ్ఛగాఁ గ్రీడించుచు మఱికొన్ని దినములకుఁ బంచత్వము నొందెను. అటుపిమ్మట యమాజ్ఞచేఁ దప్తలోహమయ శయనతలంబున దప్తతామ్రమయ స్త్రీవిగ్రహమును గౌఁగిలింపంజేసి, కొంతకాలము తప్తలోహ స్తంభమును గౌఁగిలింపఁజేసి చిరకాలము మీరలు నానావిధనరక దుఃఖములను బొందించిరి.

తదనంతర మామహారాజు యమాజ్ఞచే నవశిష్టపాప ఫలానుభవముకొఱకు శునకముగా జనించి తత్ఫల మనుభవించెను. సకల పాపక్షయమయిన పిమ్మటఁ దులసీవృక్ష మూలమందుఁ దపస్వియగు బ్రాహ్మణుఁడు పోసిన గంగానదీజలమును ద్రావెను. తరువాత వ్యాధునిచే ఖండింపఁబడి పంచత్వము నొందెను. తులసీ వృక్షమహిమంబును గంగానదీజల మహిమంబును వర్ణించుటకు నలువకైన శక్యము గాదుగదా! ఈ కారణముచే వైకుంఠ లోకమునకుఁ దీసికొనిపోవు చున్నాము. తులసీవృక్ష మూలజల పానంబు విశేషమగు పుణ్యఫల మిచ్చుచున్నది. కావున నీ సుకృతకర్మముచే వైకుంఠ లోక నివాస సుఖము సంభవించె నని బోధించి విష్ణుమందిరమునకుఁ దోడ్కొని యేఁగిరి. ఈ ప్రకారము తులసీవన మాహాత్మ్యమును మీకుఁ జెప్పితిని. ఈ యధ్యాయమును విన్నవారును, బఠించువారును విగతపాపులయి స్వర్గలోక సుఖ మనుభవింపఁ గలరు.

విష్ణుపంచక మాహాత్మ్యము

శౌనకుఁడు కార్తికమాసమందలి విష్ణుపంచక వ్రత మాహాత్మ్యమును జెప్పుమనిన సూతుం డిట్లనియె. విష్ణుపంచక వ్రతము వ్రతములలో మిగుల శ్రేష్ఠమయినది. విష్ణుపంచక వ్రతమందు సర్వదేవతా పరివారముతోను, మత్స్యకూర్మాది దశావతార పరివారముతోను, గరుడ విష్వక్సేనాదులతోను, రాధాకృష్ణులను బూజింపవలెను. బ్రహ్మచారియు గృహస్థుడును వానప్రస్థుండును యతియు నీ నలుగురును విష్ణుపంచక వ్రతము నాచరించుటచేత విష్ణులోకము నొందఁగలరు. విష్ణుపంచక వ్రతము సర్వపాపహరమయినది.

ఆ విష్ణుపంచక దినములయందు స్నానదానములు విశేష ఫలప్రదములయినవి. శ్రీకృష్ణ సన్నిధియందుగాని, తులసీ సమీపమునఁగాని, ఘృతదీపమును సమర్పించి శ్రీకృష్ణుని బూజించువాడు విష్ణుమందిరము నొందఁగలడు. చాతుర్మాస్యముల యందు సఫల్యమగు బ్రహ్మచర్య నియమములు [illegible] నియమంబును, హరివాసరోపవాసంబును, [illegible] స్నానపూర్వక విష్ణుపూజనంబును, చేయువారు విష్ణుమందిరమున నివసింతురు. చాతుర్మాస్యములలో కార్తిక మాసము మిగుల శ్రేష్ఠమయినది.

ఆ కార్తిక మాసములో శుక్లపక్షము. శుక్లపక్షములో విష్ణుపంచక మెక్కుడయినది. కార్తిక శుద్ధ ఏకాదశి మొదలుకొని పూర్ణిమ పర్యంతము విష్ణుపంచక మనఁబడును. ఏకాదశీ దివసమున గోమయంబును, ద్వాదశియందు గోమూత్రంబును,

త్రయోదశియందు గోక్షీరంబును, చతుర్దశియందు గోసంబంధమయిన దధియును సేవించి, యైదవదినమునఁ బ్రాతస్స్నానమాచరించి శ్రీకృష్ణుని బూజించి బ్రాహ్మణులకును, సువాసినులకును, నన్నదానము చేయవలెను.

అటుపిమ్మట వారిని సదక్షిణతాంబూలదానముచే సన్మానించి పంపి పంచగవ్య ప్రాశనముఁ జేయవలెను. విష్ణుపంచక దినములయందుఁ దులసీదళములచే హరిని బూజించువార లీలోకమున సకల సుఖముల ననుభవించి విష్ణుమందిరమున నివసింతురు. ఈదినములయం దశక్తులైనవారు కందమూలములనుగాని, ఫలములనుగాని, హవిష్యాన్నమునుగాని భుజింపవలెను. ఈవ్రతమువలన సకలపాప వర్జితులై యధిక సుఖము నొందఁగలరు. ఈయర్థమం దొక కథను జెప్పుచున్నాను. సావధాన చిత్తముతో వినుఁడు.

పూర్వకాలంబునఁ ద్రేతాయుగమందు దండకరుఁ డను చోరుండు కలఁడు. వాఁడు పరస్త్రీ, పరధనాసక్తుఁడును, వేశ్యాస్త్రీరతుఁడును, బ్రహ్మస్వాపహారియు, విశ్వాసఘాతుకుండును మద్యమాంసాశియు, జ్ఞాతివృత్తిచ్ఛేదకారియు, మిత్రద్రోహియు నగుచు సర్వజన పీడాకరుఁడై సంచరించుచుండెను. అట్టియెడ గ్రామనివాసులును, బంధువులును, జ్ఞాతులును గలిసి దూయమాన మానసులయి యతిక్రోధముతో నాచోరుని మహారణ్యమునకు వెడలఁగొట్టిరి.

అప్పుడు వాఁడరణ్యవాసులయిన దొంగలతో స్నేహము చేసి చౌర్యముచేతనే జీవించుచుండెను. ఆ మహారణ్యములో

గంగాతీరమున నొక విష్ణుక్షేత్రము కలదు. అక్కడ ననేక మహాత్ములు కార్తీక శుక్లైకాదశీ తిథియందు విష్ణుపంచక వ్రతము నారంభించి గంధపుష్ప ధూపదీప నైవేద్యములచే లక్ష్మీనారాయణులను బూజించు చుండిరి. వాఁడావిష్ణుక్షేత్ర మున కరిగి యిక్కలి కొనుధార్తుఁడై "నాకన్నము పెట్టుఁ" డని ప్రార్థించుచు, వారినిఁ జూచి తద్దర్శన ప్రభావముచే హింసా చౌర్యక్రౌర్యాదులను విడిచి నిర్మల హృదయుఁడై శ్రద్ధా భక్తులతో నమస్కరించి "మీరు చేయుచున్న పూజావిధాన మెట్టిది, తత్ఫలం బేమి నానతిం"డని, ప్రార్థింప వారిట్లనిరి.

"ఈదినము మొదలుకొని పూర్ణిమ పర్యంతము విష్ణు పంచక వ్రతము నాచరింపవలెను. ఈదినములయందు శాల్యన్నమును భుజింపఁ గూడదు. ఏకాదశియందు గోమయమును, ద్వాదశియందు గోమూత్రమును, త్రయోదశియందు గోక్షీరంబును, చతుర్దశియందు గోసంబంధమైన దధియును భుజించి యైదవ దినమున నక్తముండి పంచగవ్య ప్రాశనము చేయవలయును. ఇట్లు విష్ణుపంచక వ్రతనియమము కలవారు సకల పాపవర్జితులయి పునరావృత్తి రహితంబగు శాశ్వత వైకుంఠ లోక నివాససుఖము ననుభవింతురు. అన్ని వ్రతముల కంటె నీవ్రత మధికపుణ్య ఫలప్రదమైన" దని చెప్పిన, యాఋషీశ్వర వచనముల నాకర్ణించి నేననేక ఘోరపాపముల నాచరించితిని. నేనెట్లు కృతార్థుండ నౌదునని యనుకొనుచు, గుండె దిగులుచే నుం, వారిధర్మ వచనోపదేశమువలన బశ్చాత్తాపసంతప్తుఁడై లక్ష్మీ నారాయణ దివ్యమంగళ విగ్రహమును నిరంతరము మనంబున నుపాసించుచు విష్ణుపంచక వ్రతము నాచరించి యాగంగాతీర

మందే మృతనొంది దివ్యవిమానారూఢుఁడై విష్ణుసమాన రూపమునొంది జన్మవర్జితుఁడై విష్ణుమందిర నివాస సుఖమును బొందెను. ఈ విష్ణు పంచక వ్రతము నాచరించువారు పునరావృత్తి రహితంబైన ముక్తిం బడయఁగలరు.

దాన మాహాత్మ్యము

శౌనకుఁడు దానమాహాత్మ్యమును జెప్పుమనిన సూతుండిట్లనియె. దానములలోఁ బృథివీ దానము సర్వోత్కృష్ట మయినది. సస్యయుక్తమయిన పృథివిని దానముఁ జేయువా రీలోకమందు సకల భోగముల ననుభవించి స్వేచ్ఛగా స్వర్గాది దివ్యలోక భోగముల ననుభవింతురు. పిమ్మట విష్ణు సాయుజ్యము నొంది వైకుంఠ లోకమున విష్ణుమందిరమందు నివసించెదరు. స్వల్ప పరిమాణముకల భూమిని దానముఁ జేసినను, మర్త్యలోకమందు సార్వభౌముఁడయి జనించి యాయురారోగ్య యుక్తుఁడై, పుత్రమిత్ర కళత్ర పశువిత్తాది సుఖముల ననుభవించి పునరావృత్తి రహితంబగు ముక్తి పదంబు నొందెదరు. కుటుంబ పోషణ పర్యాప్తంబైన భూమి నిచ్చువారికి నింతఫలంబు గలదని చతుర్ముఖాదులైన నుడువ లేరు.

భూదాతయుఁ బ్రతిగ్రహీతయు వారిరువురు నతిమోదంబుతో సురలోకమందు నివసింతురు. వ్యాస వసిష్ఠ పరాశరాదులు కన్యా భూసస్యాదులకంటెఁ బ్రతిగ్రహ దోషంబు లేదని స్మృతులందుఁ జెప్పిరి. కాఁబట్టి యితర దానములకన్న భూదానమె యెక్కుడయినది. స్వర్గమైన భూమినిఁగాని వర

దత్తమైన భూమినిగాని, హరించువారు, పితృదేవతాసహితులై చిరకాలము నరకము ననుభవింతురు. దేవభూముల నపహరించువారికి నరకమునుండి నిష్కృతిలేదు. పరదత్తమైన భూమిని రక్షించు భూపతి శాశ్వతముగా స్వర్గమునందు సుఖమున నివసించును. బ్రాహ్మణునకు గోదానము చేయువారు సస్యయుక్తమయిన భూమినిచ్చిన ఫలము నొందగలరు.

వృషభదానము చేయువారు నిఖిల పాపవర్జితులయి శివలోకమును బొందుచున్నారు. సువర్ణదానము సకలపాపము లను నశింపజేసి వైకుంఠలోకమున స్వర్గమున నివాస సుఖమును గలుగజేయును. ఉత్తమ బ్రాహ్మణునకు తిల ప్రమాణ సువర్ణము నిచ్చినను, ఆ సువర్ణ దానము విష్ణు మందిర నివాసమును గలుగజేయును. రజితము నిచ్చినవారు చంద్రలోకమున నివసించి, నిరంతర గానామృతపానము చేయుచు, చిరకాలము విశేషముగు సుఖము నొందగలరు. సాలగ్రామ ప్రదులు, తులాపురుష దానఫలమును, సప్తశైల దాన సప్త ద్వీప మహీదానఫలమును, తదితర సకలదానఫలమును బొందగలరు. తులాపురుష దానమును, సాలంకృత కన్యా దానంబును, పునరావృత్తిరహిత బ్రహ్మలోక నివాస సుఖ మును గలుగజేయుచున్నవి.

కన్యకను విక్రయించిన పురుషుని ముఖము నెన్నడు నెవరును జూడగూడదు. ప్రమాదముచే జూచినయెడల సూర్యుని జూచి నమస్కరింపవలెను. ముసలియావును జీర్ణ వస్త్రమును రజస్వలయైన కన్యకను దానము చేయువారు నిర

యము నొందగలరు. కన్యావిక్రయము గలపురుషులు చిర కాలము నరక దుఃఖము ననుభవింపఁ గలరు. సాలంకృత కన్యాదాతలు చిరకాలము సురలోక బ్రహ్మలోక నివాస సుఖము నొందఁగలరు. ఛత్రమును, పాదరక్షలను, దానముఁ జేయువారును, వస్త్రదానముఁ జేయువారును, దివ్యాంబరా భరణాలంకృతులయి దివ్యభోగముల ననుభవింతురు. మాంత కదళీ ఫలాదుల నిచ్చువా రమృత తుల్యఫలముల ననుభవిం చుచు స్వర్గలోకమున నివసింతురు. క్షీర దధి తక్ర ఘృతము లను దానముఁ జేయువా రమృతపానము చేసి దేవత్వమును నొంది సుఖానందములను నొందఁగలరు.

శయ్యాదానము అన్ని దానములలో మిగుల శ్రేష్ఠ మాయునది. ఆ శయ్యాదానముఁ జేయువారు బ్రహ్మలోకమును బొందుచున్నారు. గంధపుష్పాది పరిమళద్రవ్యముల నొసంగు వారు, దివ్యగంధాను లిప్తులయి పుష్పమాలికా ద్యలంకార ములను ధరించి, స్వర్గలోకమందు దివ్యభోగముల ననుభవించు చున్నారు. దీపముల నిచ్చువారును, దీపదానము జేయు వారును, స్వర్లోకమందు రత్నసింహాసనము నధిష్ఠించి దీప మాలికావృతులయి దివ్యభోగముల ననుభవించు చుందురు. విద్యనపేక్షించిన వాని నాదరించి వాని కభయమిచ్చి విద్య నుపదేశించినయెడల విద్యాదాన పుణ్యముచేత నావిద్యాదాత బ్రహ్మవిష్ణ్వాది లోకముల నొంది జ్ఞానవంతుఁడై పునరావృత్తి వర్జితుఁడై మోక్షము నొందగలఁడు.

చెఱకు రసమును, దేనెను, బెల్లమును, లవణమును దానముఁ జేయువారు, వరుణ లోకమందు దివ్యభోగ

ములననుభవించి క్రమముగా శుద్ధచిత్తులై జ్ఞానవంతులై
ముక్తిం జెందెదరు. సర్వప్రాణులకు క్షుత్పిపాసలు మిగుల
పీడాకరములగుటచే నా క్షుత్పిపాసా నివృత్తి కొఱకు సర్వప్రాణు
లన్నోదకముల నపేక్షించెదరు. అన్నోదక దానంబుచే నా
దుఃఖమును బోఁగొట్టి వారి నాదరించి సన్మానించువారు.
ప్రాణదానముఁ జేసిన వారేయగుదురు. కాఁబట్టి వారు పునరా
వృత్తి రహితముగా బ్రహ్మలోకమున నివసింతురు. యాజమాన
కృతంబైన పాపం బన్నము నాశ్రయించి యుండును. గావున
సదాచార విహీనులును, నాదరశూన్యులు నగు వారియన్న
మును పరిగ్రహింపఁ గూడదు. ఆ పాపము వారిశరీరమును
విడిచి ప్రతిగ్రహీతశరీరమును బొందును. కావున శ్రోత్రియు
లును పాషండ జనసఖ్యము లేనివారును, సదాచారయుక్తులు
నగు సద్బ్రాహ్మణుల గృహంబున భుజింపవలెను.

శ్రీమంతు లమిత ధనలోభముచే దానముఁ జేయని
యెడల నవసాన కాలమందు నా ధనమును విడిచి మిగుల
దుఃఖితులయి నరకముల ననుభవింతురు. ధనవంతులు కలి
యుగంబున భూతదయచేతను, ధనదానములచేతను, నింద్రియ
నిగ్రహముచేతను నధిక పుణ్యమును సంపాదించి, దివ్యలోక
సుఖము ననుభవింతురు. కృతయుగమందుఁ దపస్సును,
త్రేతాయుగమందు జ్ఞానమును, ద్వాపరమందు యజ్ఞమును,
కలియుగమందు దయాదాన దమములును, ధర్మార్థ కామ
మోక్ష చతుర్విధ పురుషార్థ దాయకంబులని, వ్యాసవసిష్ఠ
పరాశరాదులు చెప్పిరి. దానముఁజేయని వాఁడు మృతినొంది
నిశ్వాసమును విడుచు మిక్కిలి నరక దుఃఖమును బొందును.

బంధుసహాయ విహీనమైన పరలోకమందు ధనదానము వలనఁ గలిగిన పుణ్యమే తమకు సహాయమగును గనుక ముఖ్యముగా దానము నాచరింపవలెను. దానముచేత నాయురారోగ్యైశ్వర్య లాభమును యువతీజన లాభమును, విద్యాలాభమును, భోగలాభమును, శ్రీమంతులు పొందఁగలరు. సకలప్రాణులకుఁ దానిచ్చిన వస్తువు లభించును గాని యీయని వస్తువు లభింపలేదు. దానము మహాపాతకోపపాతకములను బోఁగొట్టి యిహపరములందుఁ జెక్కుసుఖములను గలుగఁ జేయును.

భగవన్నామ మాహాత్మ్యము – పురాణశ్రవణ ప్రాశస్త్యము

మహనీయ గుణగరిష్ఠులగు శౌనకాది మునులు భగవన్నామ మహిమమును జెప్పుమనినఁ వదలగనుసూతు నాకర్ణించి నిఖిల పురాణవ్యాఖ్యాన వైఖరీ సమేతుండగు సూతుం డిట్లనియె. నారదుండు పూర్వకాలమున యమునాతీరమందుఁ గుశాసనోపవిష్టుండును శాంతమానసుండును నగు సనత్కుమారునిం గాంచి నమస్కరించి కృతాంజలియై పూర్వకాలమందు మీరానతిచ్చిన ధర్మాధర్మముల నాకర్ణించి సంతుష్టాంతరంగుఁడ నైతిని. అధర్మనాశకంబును భుక్తిముక్తి ప్రదంబు నగు లఘూపాయమును జెప్పుమనిన నారదునితో సనత్కుమారుఁ డిట్లని చెప్పఁదొడంగెను.

ఓ నారదమునీ! సదాచార వర్జితులును సూర్యాగ్న్యుపాసనా రహితులును, జగద్వంచకులును, వేదశాస్త్ర విహిత ధర్మములందు విశ్వాసము లేనివారును, వివేక విహీనులయిన

స్త్రీశూద్రాదులును సర్వాధమ జనులును గోవింద పదారవింద శరణులయి పరిశుద్ధులగు చున్నారు. నిరంతర భగవన్నామ సంకీర్తనంబును, గోవింద పాదారవింద ధ్యాన పూజావందనంబులును సర్వపాప నివర్తకంబులయి చిత్తశుద్ధిమూలమునఁ బరమాత్మ జ్ఞానమును గలుగఁజేసి మోక్షము నిచ్చుచున్నవి. శివనిందయు, విష్ణునిందయు, గురునిందయు, హరినామనాం దర్థవాద ప్రకల్పనంబును బాహ్యశాస్త్రసక్తియు నిత్యనైమిత్తికాది సత్కర్మత్యాగంబును సంగీకృత నియమ పరిత్యాగంబును విహితకర్మములందు విశ్వాసములేకపోవుటయు నహంకార మమకారములచే నిషిద్ధ కర్మములయందు దురాగ్రహంబును ద్వాదశ్యేకాదశీ పంచపర్వ నియమ పరిత్యాగంబును, నగు దశాపరాధ యుక్తులయిన ఘనులును భగవన్నామ సంకీర్తన ప్రభావముచేఁ దదపరాధ విముక్తులయి పరమ పావనులయ్యెదరు.

భగవన్నామ మహిమమును వర్ణించుటకుఁ జతుర్ముఖాదులకైన శక్యముగాదు. భగవన్నామ సంకీర్తనమువలన మహాపాతకోప పాతకము లన్నియు మూలకారణమైన పాప సంస్కారములతోఁ గూడ నశించును. కలియుగము సర్వదోషాకరంబైనను శ్రీకృష్ణ నామకీర్తనమువలన నరులు పాపముక్తులును, బరిశుద్ధులై, పరమ పదము నొందఁగలరు. ఈ యుగమునందీమహాగుణము గలదు. భగన్నామ మహిమమును నేను జెప్పుట కసమర్థుఁడను. పురాణ శ్రవణమున శ్రద్ధకలవారికిఁ శివకేశవులు సపరివారులై ప్రసన్నులగుదురు. పురాణములయందు భగవన్నామ మాహాత్మ్యము విశేషముగా వర్ణింపఁ

బడినది. కాఁబట్టి పురాణశ్రవణముఁ జేయుము. పురాణము లను బఠించువారును, విన్నవారును, బ్రత్యక్షరమందును గపిల గోదానఫలము నొందుదురు. గంగాప్రయాగ పుష్కరసింధు సంగమాది స్నానఫలముకంటె ద్విగుణమైన ఫలము పురాణ శ్రవణము వలన లభించును.

సర్వజనులు పురాణశ్రవణమువలన ననేక జన్మార్జితం బైన పాపజాలమును విడిచి శ్రీహరి మందిరమునొందఁ గలరు. శివవిష్ణ్వాది కథాశ్రవణమువలనఁ బుత్రమిత్ర కళత్రపశువిత్త విద్యాలాభము నొంది యిహమున సమస్తసుఖముల ననుభ వించి, భగవదనుగ్రహముచే ననాయాసముగా గ్రముక్తిం బడయుదురు. పాపమనెడు మహాసాగరమును దాటుటకుఁ బ్రయత్నించు పురుషులు, పురాణ శ్రవణము మిగులఁ జిత్త శుద్ధి కరంబు గావున నెల్లపుడును బురాణ కథాశ్రవణము జేయవలయును. పురాణ వాచకుని సముచితోన్నతాసనమున గూర్చుండ నియమించి, గోభూహిరణ్య రజతవస్త్రదానములను సువర్ణ కుండల దానముచేతను, హిరణ్య ముద్రికా సమర్పణము చేతను జందన పుష్పమాలికా దానముచేతను సదక్షిణ తాం బూల సమర్పణముచేతను సన్మానింపవలెను. బ్రాహ్మణునకు భక్తితోఁ బురాణపుస్తకము నొసంగువారు హరిమందిరము నొందుదురు.

ప్రతిజ్ఞా పరిపాలన పరిత్యాగములందలి గుణదోషములు

శౌనకుఁడు ప్రతిజ్ఞా పరిపాలన పరిత్యాగములయం దుండు గుణదోషములను జెప్పుమనిన సూతుం డిట్లనియె.

ఓ శౌనకమహామునీ! నీవు శ్రీమహావిష్ణు భక్తులలో నగ్రగణ్యుండవు, సద్వ్యసనాసక్తుండవు. సావధాన చిత్తముతో వినుము; చెప్పుచున్నాను.

శివ కేశవాది విగ్రహములంగాని సాలగ్రామ శివలింగాదులంగాని స్పృశించి యీకార్యమును నేఁదప్పక చేసెదనని శపథముం జేసి కార్యమును సాంగముగాఁ జేయువారు స్వర్గలోక సుఖమును జిరకాల మనుభవించి, శ్రీమహావిష్ణుమందిరము సహవాసముగా నివసింతురు. ఆశపథమును బరిత్యజించిన వారు, చిరకాలము నరక దుఃఖమును పొందఁగలరు. శివకేశవాది నిర్మాల్యమును స్పృశించి ప్రతిజ్ఞచేసిన వారును సజ్జన సమూహమందు దక్షిణహస్తము నెత్తి యీకార్యమును దప్పక నేఁజేసెదనని ప్రతిజ్ఞచేసిన వారును సత్యసంధులై కార్యమును జేసినయెడలఁ బాపవిముక్తులై విష్ణుమందిరము నొందెదరు. ప్రతిజ్ఞా విముఖులైనయెడల యమలోకమున నరకము నొందఁగలరు. ఈయర్థమం దొక యితిహాసమును జెప్పుచున్నాను. వినుము.

పూర్వకాలమునఁ గాంపిల్యపురమున వీరవిక్రముఁడను నొక శూద్రుఁడు కలఁడు. అతఁడు గొప్పధనికుఁడు, ధార్మికుఁడు పాఁడిపంటలు విశేషముగాఁ గలవాఁడు. హరిసేవకుఁడు. ఆ వీరవిక్రముఁడు నిరంతరము విష్ణుపూజలను జేయించుచు పుత్రమిత్ర కళత్రబంధువిత్తాది యుక్తుండై సర్వభోగముల ననుభవించుచు సుఖముగా నుండెను. పితృదేవతలయందు మిగుల భక్తికలవాఁడై పితృతిథియందు బ్రాహ్మణులచే నన్నదానముఁ

జేయుంచుచు సత్యసంధుఁడై ప్రతిజ్ఞాపరిపాలకుఁడై సర్వజన ప్రియుఁడై గొప్పకీర్తిని సంపాదించెను.

అట్టియెడ నొకప్పుడు ధనవిహీనుఁడును, పరవంచకుఁడును నగు మఱియొక శూద్రుఁడు, గొప్పధనికునివలె వేషమును ధరించి, "నాకు భార్య మృతినొందినది, తిరిగి వివాహమును జేసికొనవలెను. కాఁబట్టి యొక కన్యకను నాకిప్పించి వివాహమును జేయింపవలెను. ఇతర దానములకంటె కన్యాప్రదాన మత్యుత్తమము. కన్యాప్రదానమువలన, జ్యోతిష్టోమాది క్రతుఫలంబును, గంగా, ప్రభాస, ప్రయాగ పుష్కరాది తీర్థస్నాన ఫలంబును, సకలవ్రతాచరణ ఫలంబును లభించును. మీరు మహాదాతలు పుణ్యపురుషులు, అనేక పుణ్యకార్యములను జేసినవారు. కాఁబట్టి నాకీ శుభకార్యమును జేయింపుఁ"డని ప్రార్థించెను. వాని వచనముల నాకర్ణించి యా వీరవిక్రముఁడు బంధు జన సమూహామందు దక్షిణకరమెత్తి నా కొక బాలిక కలదు. ఆ బాలికను నీకిచ్చి వివాహము గావించెదను. నీవు విచారింపకు మని పలికెను.

ఆ మాటను విని మిగుల హర్షయుక్తుఁడై విలంబమందు విఘ్నము సంభవించును. కావున శీఘ్రముగా వివాహము గావింపు మని యా నిర్ధనుఁడైన శూద్రుఁడు పలికెను. కన్యాదాతయైన వీరవిక్రముఁడు రేపటిదినమున వివాహముఁ జేసెద నని యానతిచ్చెను. అటుపిమ్మటఁ గృష్ణశర్మ యను పురోహిత బ్రాహ్మణుని బిలిచి యీ వృత్తాంతమును జెప్పెను. అపు డాపురోహితుఁడును, జ్ఞాతులు,బంధువులును,దద్వృత్తాం

తం బాశర్జించి "యీ శూద్రుడు ధనవిహీనుడు. అజ్ఞాతకుల గోత్రధన గృహాదులు కలవానికి గన్యక నిచ్చుట యనర్థంబు. వాడెవడో తెలియదు. గుణదోషముల నాలోచింపక కన్యక నిచ్చుట మిగుల దుఃఖావహం"బని నిరాకరించిరి.

దక్షిణాకరమైత్రి జనసమూహమునకు సశేషముగాఁ బ్రతిజ్ఞ చేసితిని. నేఁజెప్పిన మాటను మఱిగొనక ప్రకారము జేయుటను సమర్థుఁడను గాని వలికి నాప్రతిజ్ఞానుసారము గృహక్షేత్ర విత్తాదులతోఁగూడ గన్యకనిచ్చి వివాహము చేసెను. అపుడా జ్ఞాతులు మొదలయిన వారందఱు విస్మయావిష్ట మానసులయి వాని సత్యప్రతిజ్ఞకు సంతసించిరి. ఈ వృత్తాంతమును జూచి శంఖచక్ర గదాధరుండును, పీతాంబరుండును, భక్తవత్సలుండును, నగు భగవంతుఁడు గరుడవాహనము నధిష్ఠించి ప్రత్యక్షమయి ఓయీ వీరవిక్రమా! నీవు ద్విజశుశ్రూషారతుఁడవు. వాపీకూప తటాకారామ దేవాలయాది నిర్మాణముఁ జేసిన వాడవు. అనేకోత్సవాదులను నాను (?) భక్తులతో జేయించిన వాఁడవు. దక్షిణాకరమైత్రి చేసిన ప్రతిజ్ఞను నిర్వహించిన వాఁడవు. కావున సత్యసంధుఁడవు, నీ కులము మిగుల ధన్యమయినది. నీ జన్మము పావనమయినది, నీ తలిదండ్రులు ధన్యులు, అవసానకాలమందుఁ జిరకాలము స్వర్గలోక భోగముల ననుభవించి నా లోకమున నివసింపఁ గలవు. నా భక్తులలో నగ్రగణ్యుండవు. కావున నీకు నేదర్శన మిచ్చితి నని చెప్పి యంతర్హితుండయ్యెను.

పిమ్మట కూఁతురును నల్లుఁడును సకలభోగముల ననుభ వించుచు సంపతి యుక్తులయి సుఖముగా నుండిరి. తదనంతరం బావీరవిక్రముఁడు మఱికొన్ని దినములకుఁ బంచత్వము నొంది జననీ జనకులతోను భార్యతోను దివ్యదేహాన్వితుఁడై, దివ్య విమానము నధిష్ఠించి చిరకాలము స్వర్గలోకమందు దివ్యభోగ ముల ననుభవించెను. మఱికొన్ని దినములకు వీరలందఱును వైకుంఠ పార్షదప్రవర శోభితంబును, సువర్ణనిర్మితంబును, గరుడ ధ్వజ విరాజితంబును నగు దివ్యవిమానము నధిష్ఠించి శ్రీ మహావిష్ణ్వాజ్ఞచే వైకుంఠ లోకమున సుఖముగా నివసించి యుండిరి. గురుహస్తమెత్తి శపథము చేసిన పురుషుఁడు సత్య సంధుఁడైన యెడల వైకుంఠలోక సుఖమును బొందఁగలఁడు. అసత్య ప్రతిజ్ఞ కలవాఁడైన యెడల వాఁడు నరకలోక దుఃఖ మును బొందును. వృద్ధులయిన జననీజనకులను, వృద్ధులయిన గురుదంపతులను, అనాథులయిన బంధువులను బోషించు శ్రీమంతులు శాశ్వత వైకుంఠలోకసుఖము నొందఁగలరు. తద్విముఖులు నరకదుఃఖము ననుభవించెదరు. ఈ బ్రహ్మఖండము నకు స్వర్గఖండమని మఱియొక నామము కలదు. ఈ ఖండ మును విన్నవారును బఠించువారును జిరకాలము స్వర్గాది లోక సుఖములను ననుభవించి పరమముక్తిని బొందఁగలరు.

శ్రీ వేదవ్యాస మహాముని ప్రణీతంబయిన పద్మపురాణ మందలి బ్రహ్మఖండము సమాప్తము.